నమ్మకమైన పాత దంపుడుబియ్యం మరబియ్యంనకు
శ్రీవిజయరైస్‌కంపెనీ
గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్ నెం.704

Regd. No. M. 1118

వంపటం 49 నంచికి

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మి జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-1

శనివారం 12-5-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

భారతరాష్ట్రపతిగా తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు రాధాకృష్ణన్ ఎన్నిక

ప్రత్యర్థులు ఇద్దరి పైనా అఖండమైన మెజారిటీ

13 వ తేదీన పదవీ స్వీకారోత్సవం: నేడే ఉపరాష్ట్రపతిత్వంనుంచి విరమణ

న్యూఢిల్లీ, మే 11 :

డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ ఇవాళ అయిదు సంవత్సరాలవరకు భారత రాష్ట్రపతిగా ఎన్నికైనారు.

ఎన్నిక ఫలితమును నాయంత్రం 4.30 గంటలకు ఎన్నికోద్యోగి శ్రీ యం. కె. కౌల్ ప్రకటించారు.

డాక్టర్ రాధాకృష్ణ ప్రత్యర్థులు ఇద్దరు శ్రీ హరిరాం, శ్రీ యమునా ప్రసాద్ త్రిశూలియాలను అత్యధిక ఓట్ల మెజారిటీతో ఓడించారు.

ఈ ఎన్నికలో ఓటింగ్ సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ పద్ధతిన జరిగింది. డాక్టరు రాధాకృష్ణకు 2938 ఎలక్టరల్ ఓట్లు వచ్చాయి. వాటి నిమొత్తము 5,53,667 ఓట్లుగా పరిగణిస్తారు.

41 ఎలక్టరల్ ఓట్లు శ్రీహరిరాంకు 17 ఓట్లు శ్రీ త్రిశూలియాకు వచ్చాయి. ఈ ఓట్ల విలువ వరసగా 6,341; 6587 గా వుంటుంది.

మొత్తము బాలెటాలో 3920 ఓట్లు వున్నాయి. ఇందులో 3094 ఓటింగ్‌లో పాల్గొన్నారు.

పండిన అనుభవము ప్రజ్ఞా పాండిత్యము

డాక్టరు రాజేంద్ర ప్రసాద్ పదవీ విరమణానంతరం, డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నూతన రాష్ట్రపతిగా ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు.

పదిసంవత్సరాలు ఉపరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత డా॥ రాధాకృష్ణన్ యీ రాష్ట్రపతి భవనంలో ప్రవేశిస్తారు. వచ్చే ఆదివారంనాడు వీరు తమ కొత్తపదవిని స్వీకరిస్తారు.

రాష్ట్రపతి ఎన్నికకు క్రిందటి సోమవారంనాడు దేశ వ్యాప్తంగా పోలింగ్ జరిగింది. ఈ ఎన్నిక ఫలితాన్ని లోక్‌సభాకార్యదర్శి శ్రీ యం. యన్. కౌల్. లూసాయంత్రం పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

ఎలక్టరల్ కాలేజిలో, పార్లమెంటు (జమ్మూ కాశ్మీరు నుంచి ఆరుగురు సభ్యులతో సహా) రాష్ట్ర అసెంబ్లీల ఉభయ సభలనుంచి 8920 మంది ఓటర్లు ఉన్నారు.

డా॥ రాధాకృష్ణన్‌కు 2938 మంది ఎలక్టర్లు ఓటు చేయగా శ్రీ హరిరామ్‌కు 41 మంది శ్రీ త్రిశూలియాకు 17 మంది ఓటు చేశారు.

ఓటింగ్, సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్ధతిన జరిగింది. ఈ ఓట్ల విలువ, నిబంధనల ప్రకారం, ఆయా రాష్ట్రాల జనాభాప్రాతిపదికపై నిర్ణయించబడ్డది.

ఈ ఎన్నికలో మొత్తం 8094 మంది ఎలక్టర్లు పాల్గొనగా 98 బాలట్ పత్రాలు చెల్లనివని నిరాకరించబడ్డాయి.

ఓట్ల లెక్కింపు సమయంలో శ్రీ హరిరామ్ హాజరుగా ఉన్నారు. పంజాబ్ న్యాయవాది అయిన శ్రీ హరిరామ్, దేశంలో అత్యున్నతమైన యీ పదవికి మూడుపార్టీలు పోటీచేసి ఓడిపోయారు.

ఈ సందర్భంలో వీరొక ప్రకటనచేస్తూ రైతుగా తాను ఎన్నికకు నిలబడ్డానని, రైతుకు పాకిస్తాన్ ఎన్నో నందుకుల్ల కాంగ్రెస్ మహాత్మాగాంధీ ఆశయాలనే తిరస్కరించిందని తెలివారు.

డా॥ రాధాకృష్ణన్ ఎన్నికయిన వార్తను శ్రీ కౌల్ ఆయనకు నివేదించారు.

ఈ ఎన్నికలో ఓడిపోయిన శ్రీ హరిరామ్‌గూడా డా॥ రాధాకృష్ణన్‌ను పరిష్కించి రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు ఆయనను అభినందించారు.

74 సంవత్సరాల వయస్సున్న డా॥ రాధాకృష్ణన్, రాజకీయాలకు దూరంగా ఉంటూ, చాలా భాగం అధ్యాపకవృత్తిలోను, రచనా వ్యాసంగంలోను గడిపారు. ఆయన తమ నూతనపదవికి తత్వవేత్త నీతిజ్ఞునియొక్క పండిత అనుభవాన్ని, పాండిత్యాన్ని అపాదిస్తున్నారు.

1949 లో సోవియట్ యూనియన్‌కు రాయబారిగా పంపినప్పుడు భారతప్రభుత్వంతో ఆయనకు ప్రప్రథమంగా సంబంధం ఏర్పడ్డది. స్టాలిన్‌ను సందర్శించగలిగిన కొద్దిమంది రాయబారులలో డా॥ రాధాకృష్ణన్ ఒకరు 1952 లో ఉపరాష్ట్రపతిగాను, రాజ్యసభ ఎక్స్‌అఫీషియా అధ్యక్షుడుగాను ఎన్నికాబడినప్పటినుంచి ఆయన ఆ పదవిలో ఉన్నారు.

జీవితచరిత్ర

డాక్టర్ రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5 వ తేదీన ఆంధ్రప్రదేశ్, చిత్తూరుజిల్లా, నిరుత్తణి (ఇప్పుడు మద్రాసు రాష్ట్రంలో చేరిపోయింది) లో జన్మించారు. తిరుపతి, నెల్లూరు, మద్రాసులలో విద్యాభ్యాసము చేశారు.

1909 లో మద్రాస్ విశ్వవిద్యాలయమును నిడిచినతరువాత డాక్టర్ రాధాకృష్ణ లెక్చరరుగా మెట్రాస్ విద్యాశాలలో చేరారు. విశేషంగా ఆయన 'వేదాంతశాస్త్రాలు' అయ్యారు.

అంతటి అంతర్జాతీయ ఖ్యాతిలభించినందున 1926 లో డాక్టర్ రాధాకృష్ణన్‌ను ఆక్స్‌ఫర్డ్ పవ్యాపాలు ఇచ్చే నిమిత్తము ఆక్స్‌ఫర్డుకు ఆహ్వానించారు. అదే సంవత్సరము చికాగో విశ్వవిద్యాలయంలో హాస్కెల్ ఉపన్యాసాలు చేశారు. మూడు సంవత్సరాల అనంతరము హిబ్బర్టు ఉపన్యాసాలు ఇచ్చే నిమిత్తము లండన్‌కు ఆహ్వానించబడ్డారు. మరల ఆయన పాండిత్యానికి గుర్తింపు 1936 లో లభించింది. ఆ సంవత్సరం ఆయనను ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో ప్రాచ్యమతాల ప్రాంతీపరుగా నియమించారు. అదేసంవత్సరం ఆయన కలకత్తా విశ్వవిద్యాలయంలో కూడా మరల చేరారు.

రెండుసంవత్సరాల అనంతరం బ్రిటిష్ 'అకాడెమీ మహోపన్యాసము' చేయుటకు ఆహ్వానించారు. దరిమిలా ఆ ఉపన్యాసము 'గౌతమబుద్ధ' అనే పేరుతో ప్రచురించబడింది. అకాడెమీ సభ్యుడుగా కూడా ఎన్నికైనారు.

1939 లో ఆయన "మహాత్మాగాంధీ జీవితమునకు సంబంధించిన గ్రంథమును సంకలనముచేసి దానికి ఉపోద్ఘాతమును వ్రాశారు. ఈ గ్రంథము 70 వ జన్మదినోత్సవము సందర్భమున గాంధీజీకి సమర్పించబడింది. ఆ సంవత్సరం మే వారి 'స్పాల్డింగ్ లెక్చర్సు' కూడా ప్రచురించబడ్డాయి.

1931 నుండి 1936 వరకు డాక్టర్ రాధాకృష్ణ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా పనిచేశారు. 1939 లో బెనారెస్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా నియుక్తులైనారు. రాజీనామా గడిచిన తరువాత బెనారెస్‌లో పర్ పయాజీరావు ఏర్పాటుచేసి 'భారతీయ సంస్కృతి చారిత్రకతత్వ' చెందిన విభాగము అధిపతి అయ్యారు.

చైనా ప్రభుత్వమువారి ఆహ్వానముపై 1944 లో ఇచ్చిన 12 ఉపన్యాసాలు "ఇండియా అండ్ చైనా" అనే పేరుతో ప్రచురించబడినవి.

1046 లో అమెరికా డాక్టర్ రాధాకృష్ణన్‌కు 14 విశ్వవిద్యాలయాల్లో ఉపన్యసించే నిమిత్తము ఆహ్వానించారు.

ఆయన 1946 నుంచి 1954 వరకు ఐక్యరాజ్య సాంస్కృతిక సంఘమునకు భారతీయ ప్రతినిధిబృందమునకు నాయకుడుగా పనిచేశారు. సాంస్కృతి సంఘం ఉపాధ్యక్షుడుగాను 1948 లో అధ్యక్షుడుగాను ఎన్నికైనారు.

ఉపరాష్ట్రపతిగా డాక్టర్ రాధాకృష్ణ విదేశాలలో అనేక పర్యటనలు చేశారు. మొదట 1952, 1956 లలో పశ్చిమ యూరప్, అమెరికా దేశాలలో, 1957 లో తూర్పు యూరప్ దేశాలు, రష్యాలో పర్యటించారు. 1958 లో చైనా, జపాన్, మంగోలియా మొదలైన ఆసియాదేశాలలో పర్యటించారు. 1959 లో పశ్చిమ జర్మనీకి వెళ్ళినప్పుడు ఫ్రాంక్ ఫర్టు నగరమువారికి "గోతె పతకము"ను బహూకరించింది. 1960 లో స్వీడన్, ఫిన్‌లాండ్, డెన్మార్కు వెళ్లారు.

1954 లో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణ ప్రజాసేవను గుర్తించి 'భారత రత్న' బిరుదును ప్రసాదించారు.

డాక్టర్ రాధాకృష్ణ రచించి ఇటీవల ప్రచురించబడిన గ్రంథాలలో 'ప్రాచ్య, పాశ్చాత్య వేదాంత చరిత్ర' 'విశ్వాసపునరుద్ధరణ', 'భారతీయ వేదాంత మూలం' 'ఉపనిషత్సారము', 'సమకాలీన భారతీయ వేదాంతము' అనేవి వున్నాయి.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.
డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్థానే నూతన రాష్ట్రపతిగా ఎన్నికైనారు.

ప్లాటో స్వప్నాలను ఫలింపచేసిన భారత్

రాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నికపై రస్సెల్ ప్రశంస: దేశదేశాల జోహార్లు

న్యూఢిల్లీ, మే 11: తత్వవేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను రాజ్యాధినేతగా వరించటంవల్ల భారత దేశం ఏనాడో గ్రీకు తత్వవేత్త ప్లాటో కన్న స్వప్నాలను ఈనాడు ఫలింపచేసిందని బ్రిటిష్ తత్వవేత్త లార్డ్ రస్సెల్ ప్రశంసించారు.

స్థానిక పత్రికకొకదానికి పంపిన సందేశంలో శ్రీ రస్సెల్ ఇట్లా అన్నారు: డాక్టర్ రాధాకృష్ణన్ భారతీ రాష్ట్రపతి కావటం తత్వశాస్త్రానికి జరిగిన గౌరవంగా ఎంచవలసినట్టిది. తత్వవేత్తగా నేను ఇందుకు మరీ సంతోషిస్తున్నాను. తత్వవేత్తలు పాలకులు కావాలని ప్లాటో కలలు కన్నాడు. ఈనాడు భారతదేశం ఒక తత్వవేత్తను రాష్ట్రపతిగా ఎన్నుకొని ప్రశంసా పాత్రమైంది.

కెనడా ప్రధాని జాన్‌డీఫెన్ బేకర్ ఇట్లా అన్నారు: పండితుడుగా, తత్వవేత్తగా, రాజనీతివేత్తగా డాక్టర్ రాధాకృష్ణన్ పాధించిన ఔన్నత్యం కామన్వెల్తు అంతటానూ అన్యతినూ కూడా ప్రశంసలు పొందింది. ఆయన ఇప్పుడు భారత రిపబ్లిక్‌లో అత్యున్నతి పదవిని అధిష్ఠించటం అత్యంత ఆనందదాయకమైన విషయం.

డాక్టర్ రాధాకృష్ణన్‌ను అభినందిస్తూ సెకస్లవేకియా అధ్యక్షుడు హోస్ ప్రభృతులు పలువురు సందేశాలు పంపారు.

గవర్నర్ శ్రీ సచార్ అభినందన

హైదరాబాద్, మే 11: భారత రాష్ట్రపతిగా ఎన్నికకాలంగుకు అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ డాక్టర్ రాధాకృష్ణకు టెలిగ్రాం ద్వారా సందేశము పంపారు: "పరమ యోగ్యులు, వేదాంతి అయిన మీరు ఈ ఉన్నతిపదవికి ఎన్నిక కావడము జాతి అదృష్టమే గాక గర్వకారణము" అని ఆ సందేశములో చెప్పారు.

నాగాలు వదలిపెట్టిన భారత వైమానికులు స్వదేశానికి రాక

కలకత్తా, మే 12:

ఐదవ తేదీన నాగజాతి విద్రోహులచే బర్మా అధికారులకు అప్పగించబడిన నలుగురు భారత వైమానికులు నేడు ఉదయం 8-50 కు రంగూన్‌నుంచి యిక్కడకువచ్చి 9-25 కు తిరిగి విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరివెళ్ళారు.

భారత వైమానికదళం విమానంలో ప్రయాణంచేస్తున్న నలుగురు వైమానికులు ఉల్లాసంగా, ఆనందంగా, ఆరోగ్యంగా వున్నారు.

నీవిన్‌కు నెహ్రూ కృతజ్ఞత

రంగూన్, మే 12: నాగజాతి విద్రోహుల నిర్బంధం నుంచి నలుగురు వైమానికులకు విముక్తిసాధించడంలో సహకరించినందుకు బర్మా విప్లవనాయకసంఘం అధ్యక్షుడు జనరల్ నీవిన్‌కు భారతప్రధాని నెహ్రూ ధన్యవాదాలర్పిస్తూ ఒక సందేశం పంపారు.

నలుగురు వైమానికులు స్వదేశానికి తిరిగివెడుతూ నిన్న రంగూన్ తెల్పుతూ ఇంతకుముందు పార్లమెంటులో చేసిన ప్రకటన భాగాన్ని కూడా శ్రీ నెహ్రూ తన సందేశంలో ఉదహరించారు.

బర్మా పదాతి, వైమానిక దళాధిపతులు ఆంగ్ గ్యీ, క్లిఫ్ట్‌లకుకూడా భారత వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ ఇంజనీర్ ధన్యవాదాలర్పించారు.

బర్మా వైమానికదళానికి చెందిన ప్రత్యేక డకోటా విమానంలో హాంగ్కాంగ్‌కునుంచి రంగూన్‌కు పలుగురు భారత వైమానికులు నిన్న తీసుకొని రాబడినారు.

ఫ్లయిట్ లెఫ్టినెంట్ ఏ. ఎస్. సింగర్, ఫ్లయిట్ ఆఫీసర్లు సి. ఎస్. మిశ్రా, ఆర్. ఎ. రాస్కేల్, సార్జెంట్ జె. పి. చౌధురి 1960 ఆగస్టులో నాగ విద్రోహులు చేజిక్కినవారని, మే ఐదవ తేదీన వారిని బర్మా సరిహద్దులో నాగ జాతివారు బర్మా అధికారులు అప్పగించారని, అనంతరం వారిని హాంగ్కాంగ్‌లో వుంచినారని పాత్రికులకు విదితమే. నాగ హాంతిలో విమానం కూలంగా పైనలుగురిని నాగజాతి విద్రోహులు పట్టుకొన్న సంగతి కూడా పాత్రికులకు తెలిసినదే.

చేతికర్రల సహాయంతో నడిచిన నలుగురు వైమానికులు ఉల్లాసంగానే కన్పించారు.

రాత్రి భారత రాయబారి కార్యాలయంలో గడిపి ఉదయమే భారత వైమానికదళం విమానంలో వీరు న్యూఢిల్లీకి బయలుదేరుతారు.

భారత్‌కు అమెరికా సహాయంలో నాలుగోవంతు కోత

1 ఓటుతేడాతో సెనెట్ ఉపసంఘంనిర్ణయం

కాశ్మీర్, గోవాలపట్ల భారత వైఖరి కారణమట పాకిస్తాన్‌కు వడ్డీలేకుండా ఋణం ఏర్పాటు

వాషింగ్టన్, మే 12:

జూన్ 30 వ తేదీతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి అమెరికా చెయ్యదలచిన ఆర్థిక సహాయంలో నూటికి 25 వంతులు తగ్గించివేసేందుకు సెనెట్‌కు సంబంధించిన విదేశవ్యవహారాల సంఘం నిన్న 8-7 వోట్లతో నిర్ణయించింది.

భారత్ పట్ల సెనెట్ సంఘం వైఖరి ఇలా వుండగా ఇనుము, ఉక్కు సామగ్రి ఖరీదు చెయ్యడానికై పాకిస్తాన్‌కు అమెరికా వడ్డీ లేకుండా 450 లక్షల డాలర్ల ఋణమిచ్చేందుకు ఒడంబడికపై కరాచీలో సంతకాలు జరిగినవి.

జూన్ 30 వ తేదీతో అంతమయ్యే ఆర్థికసంవత్సరంలో 7270 లక్షల డాలర్ల మేరకు ఆర్థిక సహాయం చెయ్యడానికి అమెరికా ప్రభుత్వం నిధులు ఏర్పాటు చేసింది.

సెనెట్ సంఘం నిర్ణయం ప్రభుత్వానికి గట్టిదెబ్బేనని చెప్పవచ్చు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో (జులై ఒకటి నుంచి ప్రారంభమయ్యేది) దాదాపు 8150 లక్షల డాలర్లు సహాయం చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించుకొనివున్నది. సహాయం పెంచే ఉద్దేశంలో ప్రభుత్వం వుండగా సెనెట్ సంఘం తగ్గించే ధోరణిలో పడింది.

సెనెట్ సంఘం వోటింగ్‌కు తాము నిరసిస్తున్నామని, కోతను భర్తీ చేసేందుకు విశ్వప్రయత్నం చెయ్యబోతున్నామని సెనెట్‌లోని డెమొక్రాటిక్ పార్టీ సభ్యులు క్యూబర్ట్ హంఫ్రీ, జాన్‌స్పార్కుమాన్ అన్నారు.

నిన్న సెనెట్ సంఘంచేసిన నిర్ణయం వల్ల వచ్చే ఆర్థిక సంవత్సరంలోకూడా అమెరికా ఆర్థిక సహాయంలో 2680 లక్షల డాలర్ల కోత వుంటుంది.

విదేశాలకు 490 కోట్ల డాలర్ల మేరకు సహాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధపరచిన బిల్లు సెనెట్‌లో చర్చకు వచ్చినప్పుడు భారత్‌పై విధించబడిన కోతను పునరుద్ధరించేందుకు హంఫ్రీ, స్పార్కుమన్‌లు కృషి చెయ్యగలరట.

మొత్తానికే సున్న చుట్టే ప్రయత్నం విఫలం

భారత్‌కు సహాయాన్ని మొత్తం సున్నచుట్ట చెయ్యడానికి సెనెటర్ సిమింగ్టన్ తెచ్చిన సవరణను 8-5 వోట్లతో త్రోసివుచ్చారు. నాలుగవ వంతు కోత సవరణను ప్రతిపాదించింది కూడా ఈ డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడే.

కాశ్మీర్, గోవాల ప్రసక్తి

కాశ్మీర్ సమస్యకు భారత్ పరిష్కరించుకొనక పోవడమూ, గోవాపై భారత్ సైనిక చర్య తీసుకొనడమూ సహాయం తగ్గింపు అభ్యర్థనలకు కారణాలన్నారు.

అమెరికానుంచి పొందుతున్న సహాయంలో భారత్ సైనిక కార్యాలకు ఎంత వినియోగిస్తున్నదీ, ఇతర కార్యక్రమాలకు ఎంత ఖర్చు పెట్టుతున్నదీ, దేశ ఆర్థికాభివృద్ధి కృషిపై సైనిక వ్యయం ప్రభావం ఎట్టిదైనదీ అధ్యయనం కావడానికి కాంగ్రెస్సుపై ఒక నిపేదిక అందజేయాలని సిమింగ్టన్ సవరణ కోరింది.

భారత సైనికపాటవం శీఘ్రగతిని వృద్ధిచెయ్య బడుతున్నందున జనించిన ఆందోళనే నాలవవంతు కోతకు దారి తీసిందని రిపబ్లికన్‌పార్టీ సభ్యుడు జార్జి డైకెన్ అన్నారు.

"ఓరీ అబ్బీ - ఆ కాబూలీ వాళ్ల దగ్గరమాత్రం అప్పులైయ్యకు కోట్ - అర్పేస్తారు—"

"వాళ్లదగ్గర కెందుకెడతా మావయ్యా - నువ్వుండగా—"

అమెరికా - పాకిస్తాన్ ఒప్పందం

రావల్పిండి, మే 12: ఉక్కు, ఇనుము పానూగ్రి ఖరీదు చేసుకొనేందుకై పాకిస్తానుకు అమెరికా వడ్డీ లేకుండా 450 లక్షల డాలర్ల ఋణమిచ్చేందుకు ఉద్దేశించబడిన ఒడంబడికపై కరాచీలో నిన్న సంతకాలు జరిగినవి.

'పాక్ చైనాలవల్ల సరిహద్దుకు కలిగేముప్పు నెదుర్కోగలం'

రక్షణమంత్రి మీనన్ హామీ: లడాక్ ప్రాంతంలో పరిస్థితిపరిశీలనకై కాశ్మీరుకురాక

శ్రీనగర్, మే 11:

'భారతదేశం యుద్ధాన్ని ప్రారంభించదు. కాని దేశీయ అఖండత్వాని కేవిధమైన సవాలు ఎదురైనా దానిని నిరోధిస్తుంది. సార్వభౌమత్వాధికారానికి భంగం రానివ్వదు. ఆ పరిస్థితిలో మనం త్రిప్పికొడతాం' అని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ విలేకరులతో అన్నారు.

అంతర్జాతీయ సరిహద్దులనూ, మన సరిహద్దులనూ, యుద్ధవిరమణ లేఖనూ చైనా, పాకిస్తాన్‌లు అతిక్రమించిన సందర్భంగా తాము కాశ్మీర్‌కు వచ్చామని రక్షణమంత్రి అన్నారు.

నేడు శ్రీ మీనన్ కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్‌తోనూ, సైనికశాఖ ఉన్నతాధికారులతోనూ చాలసార్లు చర్చలు జరిపారు.

'భద్రతామండలిలో ప్రసంగిస్తూ పాక్ ప్రతినిధి శ్రీ జఫ్రుల్లా కాశ్మీర్‌పై కొండజాతుల దాడి జరుగుతుందని చెదిరించారు. ఆ తరువాత ఆయన దిగివచ్చారనుకోండి. కాని అందువల్ల వాస్తవం మారలేదు. పాక్ చెదిరింపు కాశ్మీర్ విషయంలోనే కాదు, ఈ చెదిరింపు తూర్పు పాకిస్తాన్ పక్కనగల భారత ప్రాంతానికి కూడ వర్తిస్తుంది' అని శ్రీ మీనన్ అన్నారు.

ఆజాద్ కాశ్మీర్ అంటున్న ప్రాంతపు అధ్యక్షుడు శ్రీ కుర్షీద్ ఆలీ ఖాన్ పద్ధతి యుద్ధానికి పూనుకుంటామని చేసిన చెదిరింపు విషయం ప్రశ్నించగా శ్రీ మీనన్ 'అతడెవరో నాకు తెలియదు. కాశ్మీర్ దురాక్రమణదారుగా పాకిస్తాన్‌ను గుర్తిస్తాం. జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వాన్ని ఆ ప్రాంతపు చట్టబద్ధమైన ప్రభుత్వంగా గుర్తిస్తాం. ఐక్యరాజ్య సమితిని ప్రపంచ సంస్థగా గుర్తిస్తాం. ఆజాద్ కాశ్మీర్‌ను మనం గుర్తించం. ఇది పటాటోపంగల పేరు. ఈ ప్రాంతం పాక్ కాశ్మీరి వ్యవహారాల మంత్రిత్వశాఖ క్రిందఉంది. పాక్ దళాలు ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలో ఉన్నాయి' అన్ని అన్నారు.

నేటి సాయంత్రం రక్షణమంత్రి న్యూఢిల్లీకి తిరిగి వెళ్ళేముందు కాశ్మీర్ ప్రధానితో ఒక గంట కాలం చర్చలు జరిపారు.

భద్రతామండలిలో జరిగిన చర్చల తీరుమరుట్టి ఆంగ్లో-అమెరికన్ కూటమిలో కాశ్మీరి సమస్యపై మార్పు వచ్చిందనుకొనవచ్చా అని ప్రశ్నించగా శ్రీ మీనన్ 'అలాగే కనిపిస్తున్నది. అయితే కాశ్మీర్ సమస్యపై రష్యా అనుసరిస్తున్న వైఖరి ప్రస్తుతం ఆంగ్లో-అమెరికన్ వైఖరి అవునో కాదో చెప్పలేను. ఏమైనా వారీ సమస్యను పరిశీలించ దలుస్తున్నారు' అని అన్నారు.

'చైనాతో కలసి కాశ్మీర్ హద్దులు నిర్ణయించటానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నందువల్ల చైనా, పాక్ పాత్రను కోరుతున్నదనుకోను. అది అత్యుక్తి కాగలదు. ఒకరి వెనుక ఒకరు పడుతున్నట్లు కనిపిస్తున్నది. వారొక చట్టవిరుద్ధమైన సరిహద్దుపై సంప్రతింపులు జరుపుతారు. చైనా పాకిస్తాన్‌ను లోబరచుకోవాలని చూస్తున్నది. అది వారి విధానం—కాశ్మీర్ విషయంలో రష్యా భారత్‌ను బలపరుస్తుండటం లాగా నే. కాశ్మీర్‌పై ఈవిధానం అవలంబించమని మనం రష్యాను బలవంతం చేయలేదు. కాని వారి వైఖరి ఖచ్చితంగా ఉంది.'

'కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ రష్యా మద్దతుకోసం ప్రాకులాడిస్తేనుగ అర్థంతరంగాలేదు. తనను తిరస్కరించిన అమ్మాయిని పెండ్లాడగోరిన యువకుడు 50 శాతం అంగీకారం కుదిరిందని అంటాడు. అలాగే ఉంటుంది కూడా అని శ్రీ మీనన్ అన్నారు.

సరిహద్దు గస్తీకి తాను తిరిగి పూనుకోగలనని చైనా తాజాగా చేసిన బెదరింపును ప్రస్తావించి శ్రీ మీనన్ లడాక్ సరిహద్దులలో తాము గస్తీ తిరుగలేదంటున్నారు చైనీయులు. ఆ విషయం మనకు తెలియదు. అందువల్ల గస్తీ తిరిగి ఆరంభిస్తానని చైనా బెదిరించినందువల్ల కొత్త పరిస్థితి ఏర్పడిందో లేదో నాకు తెలియదు' అని అన్నారు.

రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, మే 11: రాజ్యసభబడ్జెట్ సమావేశం నేటితో నిరవధికంగా వాయిదాపడింది.

మైసూరు శాసనసభ కాంగ్రెసు నాయకత్వం

నిజలింగప్పకు అప్పగించటానికి కాంతి నిర్ణయం: కాంగ్రెస్ అధ్యక్షునికి లేఖ

బెంగుళూరు, మే 11: మైసూరు శాసనసభ కాంగ్రెసు పక్ష నాయకత్వాన్ని శ్రీ ఎస్. నిజలింగప్ప చేపట్టటానికి వీలుగా తాము ఆ పదవి నుంచి తప్పుకోవాలని అభిలషిస్తున్నట్లు శ్రీ ఎస్. ఆర్. కాంతి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డికి లేఖ వ్రాసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

తను మంత్రివర్గం రాజీనామా ఇచ్చేందుకూ, కొత్తమంత్రిని ఎన్నుకొనే నిమిత్తం పార్టీ సమావేశం ఏర్పాటుచేసేందుకూ అనుమతించవలసిందిగా శ్రీ కాంతి ఈ లేఖలో అధిష్ఠానవర్గాన్ని అర్థించారట.

శ్రీ నిజలింగప్ప 15వ తేదీన ఢిల్లీ వెడుతున్నారు. అక్కడ కొత్తమంత్రివర్గం ఏర్పాటుగురించి చర్చలు జరుగుతాయని తెలిసింది. శ్రీ కాంతి ఢిల్లీ వెళ్లే ఏర్పాటు ఏమీ ఇప్పటికిలేదు.

హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, మద్రాసు, చిత్తూరు, బెంగుళూరు నీలపు వనుసరించి రాశి!

మా జ్యోతిష కవి రాజ్ పండిట్ దుర్గా దత్త శర్మ వైద్య శాస్త్ర నిపుణతతో సంప్రదించండి.

మద్రాసులో వేళ మార్పు మరియు చిత్తూరులో లేదు, వేళ మార్పు గమనింపుడు.

1. హైద్రాబాదు: (ప్రతి నెల 11వ తేదీ (ఉ॥ 10 నుండి సా॥ 6 వరకు) తాజ్ మహల్ హోటల్, కింగ్ కోఠీ రోడ్, ఫోన్ 3340.

2. రాజమండ్రి: (ప్రతి నెల 12వ తేదీ (ఉ॥11నుండి సా॥3–30 వరకు) శాంతి నివాస్. ఫోన్: 22-A.

3. విజయవాడ: (ప్రతి నెల 13-వ తేదీ (ఉ॥ 7–30 నుండి మ॥ 12-30; సా॥ 4 నుండి 7-00 గంటల వరకు) నెల్సన్ హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీ నగర్, ఫోన్: 286.

4. నెల్లూరు: (ప్రతి నెల 14వ తేదీ (ఉ॥ 7–30—మ॥ 1–30 గం॥) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్, ఫోన్: 100.

5. మద్రాసు: (ప్రతి నెల 14 వ తేదీ (సా॥ 5 నుండి 7–30) 15 వ తేదీ (ఉ॥ 7–30నుండి సా॥12–30) ఉడ్ లాండ్స్ హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్ రోడ్, మైలాపూరు, ఫోన్: 86461.

6. బేలూరు: (ప్రతి నెల 15 తేదీ (సా॥4 నుండి 6–30 వరకు) ఆజాద్ మేన్షన్స్ తుమ్మాంబు కారక్షిధి, ఫోన్: 123.

7. బెంగుళూరు: (ప్రతి నెల 16-వ తేదీ (ఉ॥ 7–30 నుండి 12–30; సా॥ 4–00 నుండి 7–00 వరకు) 28 తేదీ (ఉ॥7–30నుండి మ॥2) మద్రాసు ఉడ్ లాండ్స్ హోటల్, నెం. 5 సంపంగి టాంక్ రోడ్, ఫోన్: 2161.

జీవితం తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి బిలువైన వైద్య సలహా పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖు, గుండె జబ్బు, మతిభ్రమ, అశీర్ణ వ్యాధులు, శ్వేతకుష్ఠు, నరముల బలహీనత, పోదశాలు, భగందరం, ఉబ్బసం, మూర్ఛ, అతిమూత్రం, జాతరోగము, వక్షోజాలు మరియు యితర ప్రమాదకరమైన వ్యాధులు కన్నింటికి చూడండి.

Navratna Kalpa Pharmacy, Jullundur City, (India)

క్రీడారంగం

కృష్ణన్ పై యుగోస్లావియా ఆటగాడు పిలిక్ గెలుపు

ఇటలీ పోటీలలో ఆశ్చర్యకర సంఘటన

రోమ్, మే 10:

నేడిక్కడ ఇటలీ జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో మూడవ రౌండ్‌లో యుగోస్లావియా ఆటగాడు శ్రీ ఎన్. పిలిక్ జగద్విఖ్యాత ఆటగాడు శ్రీ ఆర్. కృష్ణన్‌ను 10–8, 5–7, 1–6, 6–4, 6–3 గేములతో ఓడించి టెన్నిస్ వర్గాలలో విభ్రాంతి కలిగించారు.

నీల్ ఫ్రేజర్ సోదరుడు, డాన్ జాన్ ఫ్రేజర్ (ఆస్ట్రేలియా) ప్రసిద్ధ స్వీడిష్ ఆటగాడు లుండ్‌క్విస్ట్‌ను (బదిలీ స్వీడ్ ఆటగాడు) 10–8, 6–2, 5–7, 6–4 గేములతో ఓడించడం నేటి పోటీలలో మరొక విశేషం. ఇది రెండవ రౌండ్ మ్యాచ్.

SGI Line

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ అంతస్తు, దిన్‌షావాచార్ రోడ్, బాంబే–1.

మద్రాసు–నాగపట్నం/స్ట్రాయిట్స్

ఎం. కె. కె. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

మద్రాసు నుండి 13-5-62 తేదీనను నాగపట్నం నుండి 14-5-62 తేదీనను పైనాక ప్రయాణమైపోవును.

మద్రాసులో నౌకరేవుకు ఏర్పాట్లు ఉ॥ 11 గం॥కు జాత్యుత్సవాలో ప్రారంభమగును. నౌక సా॥4 గం॥కు రేవువదలును.

మదరాసునందు ఆదివారం మ॥ 2 గంటకు తర్వాత వైద్యపరీక్షకు హాజరగు ప్రయాణీకులు, నౌకలో ఎక్కు లాంఛనములకు ఆలస్యముగా వచ్చినవారగుదురు. కావ ఈ ప్రయాణమునకు అనుమతింపబడరు. ఏజంట్లు:

కే. పి. వి. పేక్ మహమ్మద్ రావర్ అండ్ కంపెనీ.

41, లింగిశెట్టివీధి, మద్రాసు–1.

ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

నూనె తీసివేసిన వేరుశనగ పిట్టు

* కమ్మగా కైట్రోబన్ కలిగివున్న మంచి వచ్చి ఎరువు.
* తిలో 8% కైట్రోజన్ ఉంటుంది. * చెరకు, వరి, తదితర పైరులకు శ్రేష్ఠమైనది.
* పూలాంబళ్ళకు ప్రత్యేకంగా ఉండటం వల్ల పళ్ళు, ఆహారమునకు గూడా ఉత్తమమైనది.
* ఎరిడు రాల శాశ్వత. * ఈ పిట్టును కొని వెంటనే ఉపయోగించండి.
* నూనె తీసివేసిన పిట్టు పాశ్చాత్య దేశములలో (యుకే/యూరప్‌లో) ఎరువుగాను—పశువుల ఆహారముగాను విరివిగా వాడబడుచున్నది.

మిగతా వివరములకు: ఆనరరీ సెక్రటరీ, సౌత్ ఇండియా సీడ్స్ అండ్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్, పోస్టు బాక్సు నెంబరు 1819. మద్రాసు–1.

64 (మద్రాసు) పళ్ల కడవ ఎత్తే పోటీ పందెము

కర్నూలుజిల్లా, కోవెలకుంట్ల తాలూకా, తోళ్లదాని గ్రామము పొలాల ఉంగుటూరు మోటాటి కులము కాపు శింగారెడ్డి పెద్ద సుబ్బారెడ్డి కుమారుడు సుబ్బారెడ్డి అయిన నేను నా యవ్వనములో ఎత్తి బహుమానముగా సంపాదించిన 64 పళ్ళ కడవను కోవెలకుంట్ల శ్రీ పాండురంగస్వామి తిరునాళ్ల మహోత్సవ సందర్భములో ఎవరు జ్వరభోగ మహాకాళ్ళమీదికి తీసుకొని భుజముమీదికి ఎత్తుకొనెదరో వారికి నేను రు. 116/– ల బహుమతిగా యిచ్చి సత్కరించ దలచినాను.

మరల పోటీలో పాల్గొనదలచువారు 20–5–'62 వ తేదీ సాయంకాలములోగా శ్రీ డి. జి. నారాయణరావు (కోవెలకుంట్ల) గారియొద్ద తమ నామము చీటీ పొందవలయును.

శింగారెడ్డి సుబ్బారెడ్డి

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నం: 20/CN/62/9-5-1962

చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు–8, వారు ఈ క్రింద వివరించిన పనికి సీలువేసిన టెండర్లను 1962 జూన్ 2 వ తేదీ శనివారం మ॥ 1 గంటల వరకు జాబులుచేయ గోరుచున్నారు.

పని పేరు	పనియొక్క సుమారు విలువ	ఎర్నెస్టు మొత్తము	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
	రు.	రు.	రు.	
1. మంగుమూరు నుండియు కావలికి మధ్య (ప్రధాన కంకర పనికి) రెండవ ట్రాకు వేయుట గట్టి రాతికంకర సరఫరాచేయుట	57,800	1,445	10	మూడు నెలలు

పైనతెలిపిన విధముగా ధరావత్తు సొమ్మును ముందుగానే చీఫ్ కాషియర్, దక్షిణరైల్వే, పార్కు టౌన్. మద్రాసు–3, వారికి 1962 మే 30 వ తేదీ బుధవారం మ॥ 12 గంటల లోగా గాని లేక అంతకు ముందుగా గాని చెల్లించి, పొందిన రశీదును టెండరుకు తప్పక జతపర్చి సంపవలెను.

టెండర్లు 1962 జూన్ 2 వ తేదీ శనివారం సా॥ 3 గంటకు తెరువబడును.

టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును తప్పక జత పరిచి పంపవలెను. ఇవేవీ లేకుండా చేసి, ఏ పనికైనా పంపబడినదియు రెఫరెన్సు నెంబరుతోటి స్పష్టముగా తెలుపవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు కావలసినవారు ఇంజనీరు ఫారం నొక్కటికి రు. 10/– (తిరిగి యివ్వబడును) వంకన చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్కు టౌన్, మద్రాసు–3, వారికి గాని చేదా దక్షిణ రైల్వేమీద మరే స్టేషను మాస్టరుకు గాని 1962 మే 30 వ తేదీ బుధవారం మ॥ 12 గంటల లోగా చెల్లించి, పొందిన రశీదును హాజరుపరచి, చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు–8, వారి ఆఫీసునుండి పొందవచ్చును. ఈ ఫారములు ఇతరులకు మార్చరాదు.

పుష్టికర ఆహార కార్యక్రమం

మరో 7 బ్లాకులలో అమలు

మధుర, మే 5: దక్షిణరాజ్య శిశుసంక్షేమ సంస్థ సహాయంతో పుష్టికర ఆహార కార్యక్రమమును మరో 7 బ్లాకులలో అమలు జరపాలని మద్రాస్ ప్రభుత్వమువారు ఉత్తర్వు చేశారు.

కృష్ణగిరి, భవానీసాగర్, ఎన్. వి. నగరం, పల్లపట్టి కోయంబత్తూరు, అడుత్తురై, పట్టుకొట్టయి బ్లాకులలో ఈ కార్యక్రమం అమలు జరుగుతుంది.

ఈ పథకము క్రింద గర్భిణీస్త్రీలకు, చిన్న పిల్లలకు పాలిండి, చేపలు, కోడి గ్రుడ్లను ఉచితముగా సరఫరా చేస్తారు. అన్ని గ్రామాల్లో కోళ్ల పెంపకము కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

విజయవాడ పట్టణ ఇంజనీరు బదిలీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 3: ఈ పట్టణ పురపాలక ఇంజనీరు శ్రీ కుంపట్ల వెంకటేశ్వరరావును హైదరాబాదు పట్టణ ఇంజనీరుగా రాష్ట్రప్రభుత్వం బదిలీచేసింది. ఈయన స్థానే ఇక్కడికి గుంటూరు పురపాలక ఇంజనీరు శ్రీ కె. నరసింహారావు వస్తున్నారు.

శ్రీ వెంకటేశ్వరరావు ఇచ్చటికి రెండు సంవత్సరాలక్రితం వచ్చారు. ఈ పట్టణ మంచినీటి సరఫరా విషయంలో ఇంజనీరు, ఆయన బృందం ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి యీ కొరతను తీర్చారు.

నిరసనగా శ్రీ అమృతరావు కార్యక్రమం

చిలకలూరి పేట, మే 7: ప్రతి గ్రామంలో సత్యాగ్రహ ఉద్యమం జరిపేందుకు కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తము గుంటూరు గాంధి మిషన్ అధ్యక్షుడు శ్రీ టి. అమృతరావు నేడిక్కడికి వచ్చారు. శ్రీ డి. సంజీవయ్య ఆనందరావు, సానుభూతి పరులు పలువురు శ్రీ అమృతరావును కలుసుకొని, ఆయన గుంటూరులో నిరసనప్రదర్శన జరిపే సమయంలో తాము హృదయ పూర్వకంగా సుద్దతు నిస్తామని హామీ యిచ్చారు.

సాయంత్రం జరిగిన బహుకబడిన జాతులవారి సమావేశంలో శ్రీ డి. సంజీవయ్యపట్ల శ్రీ సంజీవ రెడ్డి వైఖరిని ఖండిస్తూ తీర్మానించబడినది.

రాష్ట్ర శాసనమండలి అధ్యక్షులు

ఏలూరు, మే 8: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ సోరిరామకోర్మ ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఉపాధ్యక్షుడా పరిశీలనకు ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి అభ్యర్థిగా నిలబడవలచామని ప్రకటించారు.

డా॥ శంకర శ్రీరామారావు, తాము సుధ్యా సర్కారుల పట్టభద్రులు నియోజకవర్గంనుండి శాసనమండలికి పోటీ చేస్తున్నామని ప్రకటించారు. (స్వ.వి.)

కొత్తజిల్లా పోలీసు అధికారి

పోలీసు డిప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్)గా హైదరాబాద్‌కు బదిలీ అయిన కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటుకు శ్రీ మహమ్మద్ అలీ, నిన్న బందరులో కొత్త సూపరింటెండెంటుగా నియమితులైన శ్రీ కె. రామకృష్ణయ్యచెట్టికి చార్జి అప్పగించారు.

హైదరాబాద్ కొలనులో కొత్త ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 10: ఫలేపైదా నలో ఆంధ్ర ప్రదేశ్ స్విమ్మింగ్ ఎసోసియేషన్ నిర్వహిస్తున్న ఈతకొలనులో 15 వ తేదీన నుండువెనుకలకు సర్దుబాటైన డైవింగ్ ఫ్లాట్‌ఫాంను ఏర్పాటు చెయ్యబోతున్నట్లు శిక్షకుడు శ్రీ ఎస్. ఎమ్. జులానీ వెల్లడించారు.

ఈ సాధనవల్ల ఈతప్రవీణులు అంతర్జాతీయ ప్రమాణాలను సాధించ వీలవుతుందన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త ప్రమాణం

రష్యను ప్రజ్ఞ

లండన్, మే 10: హెవీ వెయిట్ తరగతిలో ప్రపంచ ఛాంపియన్ లిఫ్టర్ శ్రీ యూరివ్నాసోవ్ 414 పౌనులు ఎత్తి తాను స్థాపించిన ప్రపంచ ప్రమాణాన్నే అధిగమించినట్లు మాస్కో రేడియో ప్రకటించింది. (సిరీతిలో ఎత్తినదీ వెల్లడికాలేదు).

టిబిసీలో జరిగిన సోవియెట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆయన పై ప్రజ్ఞా ప్రదర్శనంచేశారు. పూర్వరికార్డుకంటే ఆయన 5.5 పౌనులు అధికంగా ఎత్తారు.

భద్రాచలంలో బాడ్మింటన్ పోటీలు

భద్రాచలం, మే 10: మూడి రెడ్డి సుబ్బారావు స్మారక బాల్ బాడ్మింటన్ పోటీలు (డబుల్స్, ఫైవ్స్) భద్రాచలంలో మే 26, 27, 28 తేదీలలో జరుగనున్నవి.

నెల్లిపాకలో

మే 12, 13, 14 తేదీలలో నెల్లిపాకలో శ్రీమతి ఇంటి అన్నపూర్ణమ్మ స్మారక బాల్ బాడ్మింటన్ టోర్నమెంటు జరుగుతుంది.

డబుల్స్ పోటీలలో 16 టీములు, ఫైవ్స్ పోటీలలో ఎనిమిది టీములు పాల్గొంటవి.

తెనాలి చతురంగ పోటీలు

గౌరినాథశాస్త్రి గెలుపు

తెనాలి, మే 10: లాయర్స్ రిక్రియేషన్ క్లబ్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఇటీవల యిక్కడ జరిగిన ఆటల పోటీలలో చతురంగంలో శ్రీ కె. ఎస్. కె. గౌరీనాథశాస్త్రి, శ్రీ పి. వి. పున్నయ్య ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు.

మిగిలిన ఫలితాలు:

బాడ్మింటన్ (ఫైవ్స్):–(1) గోపాలకృష్ణమూర్తి, మోహనరావు, సుబ్బారావు, శాస్త్రి, మల్లిఖార్జునరావు (2) డి. రాజేశ్వరరావు, జి. రాజేశ్వరరావు విఠల్, కె. ఎస్. శర్మ, లోకనారాయణ.

క్యారమ్స్: డబుల్స్–(1) బాపిరాజాశర్మ, పి. కోటీశ్వరరావు (2) టి. పి. శాస్త్రి, డి. రాజేశ్వరరావు.

సింగిల్స్: (1) టి. ఎస్. బాపిరాజాశర్మ, (2) డి. రాజేశ్వరరావు.

ఉత్తమ నటుడు: శ్రీ ఎస్. వేరయ్యశాస్త్రి.

అమెరికన్ ఉపగ్రహ ప్రయోగవైఫల్యం

కేప్‌కెనెడీ, మే 10: ఖచ్చితమైన ప్రపంచపటాలను తయారుచేసే ప్రయత్నంలో అమెరికా నేడు 'అన్నా' అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది కాని ఉపగ్రహాన్ని తీసుకొనిపోతున్న రాకెట్ రెండవ అంచ ప్రేలి నందున ప్రయోగం విఫలమైంది. ఉపగ్రహం కక్ష్యంలోకి ప్రవేశించలేకపోయింది. 'అన్నా' కాంతులీనే ఉపగ్రహాల (ఫ్లాష్‌లైట్) కోవకు చెందినది.

మరో రష్యన్ వ్యోమగామి

వియన్నా, మే 10: ఈ సంవత్సరాంతాన రష్యా మరొకసారి మానవుని అంతరిక్ష నౌకలో కక్ష్యలోకి ప్రవేశపెట్టగలదని ప్రథమ వ్యోమగామి శ్రీ గగారిన్ నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో సూచించారు. ఆరునెలల పర్యటన కార్యక్రమంపై శ్రీ గగారిన్ నేడిక్కడికి వచ్చారు.

రాష్ట్ర వార్తలు

క్షీరసాగర మథన యక్షగాన ప్రదర్శనం

విజయవాడ, మే 8. 'ఆకాశవాణి' ప్రదర్శనశాలలో శ్రీ బందా కనకలింగేశ్వరరావు పర్యవేక్షణలో శ్రీ వేంకటరామా నాట్యమండలి (కూచిపూడి) వారు శ్రీదేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి రచించిన 'క్షీరసాగర మథనం' అనే యక్షగానాన్ని ఏప్రిల్ 29 వ తేదీన ప్రదర్శించారు.

ప్రథమంగా 7 నుండి 11 సంవత్సరముల వరకు వయస్సు గల బాలబాలికల బృందముచే నాటకపూర్వరంగము శోభాయమానంగా నడచినది. బాలబాలికల పదవిన్యాసము, నాట్యభంగిమ ప్రేక్షకులకు విస్మయం కల్గించినవి. హలాహల పాత్రధారిగా శ్రీ సంపత్కుమార్, మోహినీపాత్రధారిణిగా కుమారియా మినీ శ్రీ వెంపటి చినసత్యంగార్లు అభినయించారు (జ. వి.)

మార్కాపురంశాఖ తంతి తపాలసిబ్బంది సంఘం

మర్కాపురం, ఏప్రిల్ 30: పై సంఘ సర్వసభ్య సమావేశం గత సాయంత్రం డా॥ ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి శ్రీ ఎల్. బుల్లయ్య వివేదికను సమర్పించారు. తరువాత శ్రీయుతులు పూల సుబ్బయ్య (ఎం. ఎల్. ఎ) రామసుబ్బారెడ్డి, కె. కేశవరావు, అధ్యక్షులు ఉపన్యసించారు. తరువాత నూతన కార్యవర్గము ఎన్నుకోబడినది. (స్వ. వి.)

రాజమండ్రిలో మే దినోత్సవం

రాజమండ్రి, మే 1: స్థానిక కార్మిక సంఘాలవారు ప్రపంచ 'మే' దినోత్సవ సందర్భంగా నేడు 'అణ్వస్త్రాలు నిషేధించాలి' 'అపారధాన్యాల ధరలు తగ్గాలి' అని నినాదాలు చేస్తూ, పురవీధులగుండా ప్రదర్శనగా వూరేగింపు జరిపారు.

జట్టుల కార్మికులు, బండ్ల కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆడితేల కార్మికులు, అల్యూమినియం, ఇత్తడి పరిశ్రమల కార్మికులు వూరేగింపులో విశేషంగా పాల్గొన్నారు. (స్వ. వి.)

శ్రీ వేదుల సత్యనారాయణకు సన్మానం

కూనవరం, ఏప్రిల్ 28: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యులు శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారికి శ్రీ శివలింగం జగన్నాథం సూట్ పదహారు సమర్పించి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ శివలింగం జగన్నాథంగారి స్వగృహంలో జరిగిన సాహిత్యసమావేశంలో శ్రీ వేదుల వారు ఉపన్యసిస్తూ, విశ్వంసీనతి పున్న కవిత్వం మాత్రమే నిలుస్తుంది నిటూరూరు రచన లన్నిటిలో ఈ ధర్మం సుష్ఠుగా వుందని చెప్పారు. 'ప్రార్థన, అన్నమ్మటూరు' ప్రకస్త గేయములోని లోపములను వివరించి సభ్యులను ముగ్ధులను చేశారు. శ్రీయుతులు శివలింగం జగన్నాథం, బి. బుచ్చిరాజు, మిరియాల రామకృష్ణగార్లు శ్రీ వేదులవారి కవిత్వంను గూర్చి ప్రసంగించారు. శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి కృతజ్ఞత తెల్పారు. శ్రీ శివలింగం జగన్నాథం దంపతి సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ నావికాసంఘం

ఆకివీడు, మే 11: ఈ నెల 8 వ తేదీ ఆంధ్రప్రదేశ్ నావికాసంఘం సర్వసభ్య సమావేశం శ్రీ పెదపింగుల లక్ష్మణరావు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతన జరిగినది. శ్రీయుతులు బి. పి. గోపాలరాజు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, మైలా నాగయ్యవర్మ గార్లు ఉపన్యసించారు.

శ్రీయుతులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు (అధ్యక్షుడు), కాపనాతి పోతిరాజు (ఉపాధ్యక్షుడు), బి. పి. గోపాలరాజు (కార్యదర్శి–కోశాధికారి), మైలా నాగయ్యవర్మ (స. కా.), మరో 15 మంది సభ్యులతో నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు.

పొటాన్ కిరణ సహాయంతో కేన్సర్‌కు శస్త్రచికిత్స

ఉప్సల, స్వీడన్, మే 9: స్త్రీల గర్భకోశ కేన్సర్ వ్యాధికి 'కనిపించని కత్తి' అని పిలువబడే పొటాన్ కిరణ సహాయంతో శస్త్రచికిత్సలు జరుపబడుతున్నట్లు నే డిక్కడ ప్రఖ్యాత స్వీడిష్ శాస్త్రజ్ఞుడు, శ్రీ బోర్డే లార్సన్ వెల్లడిచేశారు.

కొద్ది సంవత్సరాలక్రితం ఈ కిరణం సహాయంతో పెద్దదుకు శస్త్రచికిత్సలు జరుపబడ్డాయి.

ఈ కిరణ ప్రసారంతో 40 ఏళ్ళ పైబడ్డ 15 మంది స్త్రీలకు గర్భకోశ కేన్సర్ వ్యాధికి శస్త్రచికిత్సలు జరుపబడినట్లు స్వీడిష్ వార్తాసంస్థ ప్రకటించిన వార్తను వుప్సల ఆకాడమీ ఆస్పత్రికి చెందిన ప్రొ. జాన్ జాన్‌లండ్ ధృవపరిచారు.

ఈ కిరణప్రసార శస్త్రచికిత్స ఇంకా ప్రాథమిక పరిశోధనాదశలోనే వున్నదని ఈ చికిత్సవల్ల వ్యాధి తగ్గుతున్నట్లు కన్పిస్తున్నదని వారు తెల్పారు. ఏమైనప్పటికీ గట్టి నిర్ధారణలు చేసుకోవటం అప్పుడే సాధ్యంకాదని వారు చెప్పారు.

మెరకపట్టిన నౌక

పాంబన్, మే 10: బొంబాయినుండి 900 మంది ప్రయాణికులతో బయలు దేరిన 'చంపావతి' నౌక అండోవీదీ ముఖప్రాంతంలో మలుపుతిరిగి పాంబన్‌ను సమీపిస్తుండగా సముద్రపు పాటు వల్ల మెరకపట్టింది. రేవు అధికారులు ఈ నౌకను మళ్లీ నీటిలో చేర్చటానికి ఎనిమిదిగంటల కాలం పట్టింది.

వివాహం

మద్రాస్, మే 11: 'మెయిల్' పత్రిక' న్యూస్ ఎడిటరు శ్రీ వి. పి. వి. రాజన్ తమ కుమార్తె చి॥ సౌ॥ రాధామణిని చి॥ కె. వి. ఎ. నారాయణన్‌కు ఇచ్చి నిన్న త్యాగరాయనగర్, న్యూ బోగ్‌రోడ్‌లోని కామాక్షీ కల్యాణ నిలయంలో వైభవముగా వివాహం జరిపించారు. సుముహూర్తమునకు, తరువాత సత్కారవిందుకు పుంధుమిత్రులు నగర ప్రముఖులు పలువురు వచ్చి వధూవరులకు ఆశీర్వదించారు.



కీ॥ శే॥ శ్రీ రావిపాటి సత్యనారాయణచౌదరి.

శ్రీ రావిపాటి సత్యనారాయణ చౌదరి మృతి

రాజమండ్రి, మే 7: ఆశుకవి యోగి ద్యమ యోధ శ్రీ రావిపాటి సత్యనారాయణ చౌదరి (79) నేటి ఉదయం యిక్కడ వారిపుత్రుడు ఆర్. వి. చౌదరి గృహంలో దివంగతులైనారు. శ్రీ సత్యనారాయణ చౌదరి 1921 లో కొరాగారవాస మనుభవించిన తొలి రాజకీయ బాధిత దళంలోనివారు. వీరికి కుమారుడు, 4 గురు కుమార్తెలు వున్నారు. (స్వ. వి.)

పన్నూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల

పన్నూరు, మే 11: స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పుష్కరి (12 వ) వార్షికోత్సవ మహాసభ ఏప్రిల్ 30 వ తేదీన డా॥ రాణీ వేంకటాచలపతి ప్రసాదశాస్త్రి వయనులు (విజయవాడ) అధ్యక్షతన జరిగినది. డా॥ ముదిగంటి సుబ్బరంగయ్య శ్రేష్ఠి సభను ప్రారంభించారు. వైద్యశాల మెడికల్ ఆఫీసరు డా॥ గంగరాజు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి సందేశములను, వార్షిక నివేదికను చదవారు. సర్వశ్రీ జనార్దనరాజు, బాదూరు శేల్వకుమార్, గంగరాజు సుబ్రహ్మణ్యశాస్త్రి, ఈ కేపల్లి కృష్ణయ్య, దొమ్మరాజు గోపాలరాజు, శ్రీ స్వయంప్రకాశ స్వాములవారు ఆయుర్వేద ప్రాశస్త్యమును గూర్చి ప్రసంగించారు. గంగరాజు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి బందన సమర్పణ చేశారు.

నూతనభవన ప్రవేశోత్సవము డా॥ ఈ కేపల్లి వేంకటకృష్ణశర్మ పర్యవేక్షణ క్రింద జరిగినది. శ్రీ దొమ్మరాజు గోపాలరాజు (ఎం. ఎల్. ఎ.) నూతన భవన ప్రారంభోత్సవము జరిపారు.

బొంబాయి మార్కెటు

బొంబాయి, మే 11:

వెండి రెడి	రు. 219.80
బంగారం రెడి	రు. 121.50
నవరత్న	రు. 97.00

మద్రాసు

మద్రాసు, మే 11:

నవరత్న (8 గ్రాములు)	రు. 98.5
మైసూరు బంగారం 10 (గ్రాములు)	రు. 124.6
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 122.5
వెండి దిమ్మెలు రెడి (1 కిలో గ్రాం)	రు. 226.0
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.3
వేరుశెనగ నూనె (100 కిలోగ్రాం) మద్రాసు గిడంగిపట్టి చిల్లరగా రెడి	
పెట్టెర్ 3 యస్. యం. పి.	రు. 179.0
100 కిలోగ్రాం తిరువరూరు	రు. 153.0
80 కిలోగ్రాం వేరుశెనగకాయలు (మేలురకంపంట)	
సుపీరియర్	71
(Bold)	70
పశిపిపంట	66/67
(16.6 కిలోగ్రాం)	
క్వింట్ యం. యస్.	రు. 44–50
ఆరోస్	రు. 43–50
రాజా	రు. 43–50

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, మే 10: వేరు జాతి వాయిదాధరలు శం॥ క్రింది విధంగా ఉన్నాయి:

ప్రారంభం ధర	34.74
ముగింపు ధర	34.70

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

ఆదివారం మే 13

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమం 7-45 సిహెచ్. భీమశంకరరావు • ఖయాల్ 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మార్ఫుట్యూన్స్ 8-35 సుబద్ర సంగీతం 8-45 పిల్లలకు పాటలు 9-00 బహ్రీంశేలియే.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగపల్లి–స్త్రీలకార్యక్రమం 2-00 ప్రాదేశిక సుగమ సంగీత 2-10 ఉ. వా. 2-20 బాల వినోదం పిల్లలకార్యక్రమం 3-00 తెరుణ భారతి–యువజనుల కార్యక్రమం 4-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-00 (హిం. వా. 6-15 నగరవాణి 7-15 పాప్ ఎ పాప్: కె. ఎస్. బేగ్ 7-30 వాద్యబృందము 8.00 చిత్రసీమ 8-30 సిహెచ్. భీమశంకరరావు ఖయాల్ పూరియా 9-15 ఉర్దూలో వా. 9-30 ఢిల్లీ నుండి రిలే 9-15 మరఠ సంగీత 10-00 పి. హెచ్. భీమశంకరరావు: ఖయాల్ 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-00 ఎ వలె 8-30 ఎస్. పి. సత్యనారాయణ పి. పుష్పస్వామి వయొలిన్.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 2-10 వయొలిన్ 2-20 ఎ వలె 4-00 వాతావరణ సూచన.

(60-12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 జానపదతెలుగు బృందావన సారంగ ఉదాహరణాత్మక ప్రవచనం 9-30 ఎ వలె 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని 6-55 ప్రసార విశేషాలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి (హైదరాబాద్ నుండి రిలే) 7-45 త్యాగరాజస్మృతి సమాన్యాయం: 8-15 హిం. వా. 8-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమం.

మ॥ 12-30 విశాఖపట్టణం భారతి గానసభలో జరిగిన కచేరీనుండి కొన్ని ఘటాలు 1-30 లలిత సంగీతం 2 వాతావరణ సూచన 3 తెరుణభారతి (హైదరాబాద్ నుండి రిలే) 4 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 (హిం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం: చిలుకా నాదాతిక 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కల్పలతి శోభితులు శోభిన వాటలు 7-45 (హైదరాబాద్ నాకవాణి లాల్ గుడి జి. జయరామన్ వయొలిన్ 9-15 లలిత సంగీతం 9-30 ఢిల్లీ నుండి రిలే 9-45 శాస్త్రీయ సంగీతం 10 సుందరంపల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుంబి ప్లాజెల్‌గల్ 7-00 వాద్యగోష్ఠి 7-10 చేతి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15

సముద్రం నుంచి మంచినీరు

అమెరికా ఉద్యోగులతో మేయరు చర్చ

ముంబాయి, మే 10: బొంబాయిలో నీటి సమస్యను పరిష్కరించే నిమిత్తము, సముద్రపు నీటిని మంచినీరుగా మార్చే విషయమై పేరు కార్బైడ్ ప్రతినిధులు, అమెరికా కౌన్సిల్ జనరల్ ముంబయి వచ్చారు.

అమెరికా కౌన్సిల్ జనరల్ కార్యాలయంలో జరిగిన పరూ చేశారు లో కౌన్సిల్ జనరల్ డాక్టర్ జి. డబ్ల్యు. పిమన్సు, మేయరు శ్రీ సదాశివ్, కమిషనరు శ్రీ కాలేకుమార్యాగ్నం, వాటర్ వర్క్స్ ఇంజనీరు శ్రీ పి. టి. రాఘవన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వాటర్ వర్క్స్ శ్రీ కె. కంటబరమణారెడ్డి పాల్గొన్నారు.

ఈ విషయానికి సంబంధించిన పరూ భారమును అమెరికావారు తెప్పించి భరపూరా చేస్తామని కౌన్సిల్ జనరల్ హామీ ఇచ్చినట్లు మేయరు చెప్పారు. టి. వి. యం. ద్వారా సముద్రపుటుట్టూ వున్న నీటి వనరులను గురించి పరీక్షలు చేయుటకు ఏర్పాటు చేయించ వలసిందిగా మేయరు కోరారు.

మూడునెలల్లో పంట: పశుగోళ రైతు కృషి

కొయ్యూరు, మే 11: పై అంశము క్రింద ఏప్రిల్ 30 వ తేదీ పత్రికలో పడిన వార్తలో క్రింది సవరణలు గమనించగలరు.

పంటకాలువడి 20 ఎకరములలో పగటుక ఎకరాకు 26 బస్తాలు. కాని 20 బస్తాలుకాదు. ఇలా పండించిన రైతు గ్రామంపేరు యెల్కొగుకాదు. అతని పేరు కాదు కొయ్యూరు. వ్యవసాయశాఖవారు ప్రయోగాత్మకంగా పండించిన భూమిలో ఎకరాకు 28 బస్తాలు రాబడి వచ్చినా, పగటుక ఎకరాకు 26 బస్తాల పంట పండినది.

రాజకీయపక్షాలనిధులజప్తు

కరాచి, మే 10: ప్రస్తుతం నిషేధంలోవున్న రాజకీయపక్షాల నిధులను ప్రభుత్వం జప్తు చేస్తుందని పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం ఆయా పక్షాలకు నోటీసు జారీచేసింది.

నిధులను ఎందుకు జప్తు చేయకూడదో నెలరోజులలోపల లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఆ నోటీసులో ఆదేశించారు.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, మే 11: పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య మే 18 తేదీన ఉదయం విశాఖపట్నం బస్సులో రాత్రికి తిరిగివస్తారు.

రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి 13 తేదీన తెంగుదేశం కడతారు. అక్కడనుంచి మైసూరు మీదుగా ఊటీవెళ్లి 21 వ తేదీన తిరిగి వస్తారు.

సంస్కృత సమ్మేళనం సంస్థాపకులు శ్రీ గిరిధారీశరణ్ త్రివేది మొన్న 10 వ తేదీన రాష్ట్రపతి భవనంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను దర్శించి తమ సమ్మేళనం తరపున వారికి పీఠికలు శుభాకాంక్షలు అందజేసి పూలమాల సమర్పించారు.

రష్యావంటి దేశాలలోనే పరోక్ష సుంకాలు అధికం

బడ్జెట్ పైచర్చకు ఆర్థికమంత్రి సమాధానం: కమ్యూనిస్టు సభ్యులతో వాగ్వాదం

కొత్తపన్నుల విషయంలో ప్రభుత్వ నిర్ణయం ఆర్థికబిల్లు ప్రతిపాదించేటప్పుడు వెల్లడి

న్యూఢిల్లీ, మే 10:

కొత్తపన్నుల విషయంలో తమ కందిన వివిధ అభ్యర్థనలపై ప్రభుత్వ నిర్ణయాలను ఆర్థిక బిల్లును ప్రతిపాదించే సందర్భంగా ప్రకటించగలమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

1962-63 సంవత్సరంబడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన సాల్టురోజుల చర్చను ముగిస్తూ శ్రీ దేశాయ్ తొమ్మిది సంవత్సరం ప్రతిపాదించిన బడ్జెట్ విమర్శలకన్నా హర్షామోదాలనే పొందిందని. దేశపరిస్థితుల దృష్ట్యా లోటు ప్రతిపాదించినపన్నులు న్యాయమైనవి, అర్థమైనవిఅనే అభిప్రాయం కానవస్తున్నదని అన్నారు.

కలవారిదగ్గరనుండి ఘనంగానూ లేని వారినుండి అతి స్వల్పంగానూ నిధులను సమకూర్చే విధంగా తాము బడ్జెట్‌ను రూపొందించామనీ, సత్యాన్ని విశ్వసించేవారు తమ బడ్జెట్‌ను బలపరచాలనీ శ్రీ దేశాయ్ అన్నారు

చర్చ సజీవంగా ఉంది. చర్చ సందర్భంగా ప్రస్తావితమైన వివిధ అంశాలకు సమాధానం చెప్పలేకపోయినా పథివారి విమర్శలవల్ల సూచనలవల్ల ప్రభుత్వం లబ్ధి పొందేటట్లు చూస్తాను.

'కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు విధానాలలో వాకు విశ్వాసం లేదని కొందరు గుసగుస లాడుతున్నారు. ఇలా గుసగుసలాడేవారికి బహిరంగంగా బయటపడే ధైర్యం ఉండాలి. వారికి ధైర్యంలేదు. అయినా వారి భోరణి నాకర్థంకాకుండా ఉంది.'

'నా విశ్వాసాలను గురించి నేను తరచు మాట్లాడాను. వాటి కనుగుణంగా జీవించటం మాత్రమే నాకు తెలుసు. వాటిని గురించి గొప్పగా చెప్పటం ప్రారంభిస్తే గొప్పలు ఎక్కువై క్రియ తగ్గుతుంది. అయితే నా కమ్యూనిస్టు మిత్రులు చేసే విమర్శల ప్రభావం కొన్ని సందర్భాలపై ప్రసరిస్తుండటం నేను గమనించాను.'

'నేను సమర్పించిన బడ్జెట్ ప్రభుత్వపు బడ్జెట్. ఈ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రతినిధులు నిర్వహిస్తున్న ప్రభుత్వం ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెస్ ప్రతినిధులను అత్యధిక సంఖ్యలో ప్రజలు ఎన్నుకున్నారు. కాంగ్రెస్ తనవిధానాలను నిలబెట్టుకొంది. ఏవాడో ప్రజలు మంగుంచింది. సోషలిస్టు పద్ధతిని కాంగ్రెస్ ఏవాడో అమోదించింది. ఎవరు ఏమన్నా కాంగ్రెస్ తన పద్ధతిని మార్చదు. మాటలు చెప్పకపోయినా క్రియ అధికంగా చేసింది. కాంగ్రెస్ తన విధానాన్ని మరిచి ఎందుకు మార్చవలసి వచ్చిందో బహిరంగంగా వివరించింది. సవరిస్తుంది. అలా చేయటానికి కాంగ్రెసు సిద్ధపడదు.'

'దమాష్యంగా దొంగచాటుగా చేయటంలో కాంగ్రెసుకు నమ్మకంలేదు (మంచి భావాలు). ముక్కుసూటిగా శాంతియుతంగా క్రమంగా పనిచేయటం కాంగ్రెసుపద్ధతి. అందుచేతనే నేను కాంగ్రెసుకు విశ్వసనీయుడి. మహాత్ముని పరిశ్వాసియం లో కూడ నాకు నిశ్చయం ఉంది. పంచవర్ష కేంద్రీకృతం కావటానికి నేను వ్యతిరేకిని. ప్రజలలో లేమి, భేదమూ ఉండకూడదు. అందుకే కాంగ్రెసు సోషలిసు అదర్శాన్ని స్వీకరించింది. సర్వోదయాన్ని కూడ నాంధి పస్తున్నది. కాని అది అంతి నేరికగా దీర్ఘంగా పాల్గొనయే విషయంకాదు. నా ఉద్దేశంలో కాంగ్రెసు ఆమోదించిన సోషలిజం సర్వోదయానికి ప్రథమ సోపానం. అంతేకాని కాంగ్రెసువారి సోషలిజం కమ్యూనిస్టుల సోషలిజం కాదు.

హింసా విధ్వంసాలను త్యజిస్తే కమ్యూనిస్టుల సోషలిజంతో వారు జగడంలేదు అని శ్రీ దేశాయ్ అన్నారు.

పరోక్షసుంకాలను సమర్థిస్తూ శ్రీ దేశాయ్ ఇలా అన్నారు.

'సోవియట్ సమాఖ్యలాంటి దేశాలలోనే పరోక్షసుంకాలు అధికంగా ఉన్నాయి. మరి కమ్యూనిస్టుసభ్యులు చేసిన పరోక్షసుంకాల సంగతు విమర్శిస్తున్నారో వారు అర్థంకావటం లేదు.'

ఒక కమ్యూనిస్టు సభ్యుడు ఈ సమయంలో కలుగజేసుకొని 'రష్యాలో ప్రజలకు విద్య, ఆరోగ్య పరుపాయాలు అందజేసిన తరువాతనే పరోక్షసుంకాలు విధించింది' అన్నాడు.

అంతట శ్రీ దేశాయ్ 1926-36 సంవత్సరాలమధ్య రష్యాలో విపరీతమైన పన్నులు విధించారని ఒక పుస్తకంలోని భాగాలను చదివి వినిపించి ఈ కాలపు రష్యాను ఈనాటి భారతీనో పోల్చదమ్మ. ఈపుస్తకాన్ని బట్టి ఆకాలంలో రష్యాలో ప్రతికుటుంబమూ తన ఆర్థికాదాయంలో 60 శాతం పన్నుల రూపంలో తిరిగి ప్రభుత్వానికి కట్టేదే అన్నారు.

శ్రీమతి కేణుచక్రవర్తి: ఆ పుస్తకం ఏమిటి?

శ్రీ దేశాయ్: సోవియట్ పన్నులపై అమెరికాలోని హార్వర్డు విశ్వవిద్యాలయం ప్రకటించిన పుస్తకం (పశ్చుల నవ్వులు.)

ఒక ప్రతిపక్ష సభ్యుడు: 1936 లో సోవియట్ రష్యాలో ఎంతమంది విద్యావిహీనులు నిరుద్యోగులు ఉన్నారో చెప్పగలరా?

శ్రీ దేశాయ్: 44 సంవత్సరాల అభివృద్ధితరువాతకూడ రష్యాలో ఈనాటి భారతదేశంలోని అనేకులకన్నా అధోగతిలో ఉన్న ప్రజలు ఉన్నారు రామన్న 30 సంవత్సరాల భారతీయులు రష్యన్ అభివృద్ధి తరువాతి భారతీయులు రష్యన్ ప్రజలకన్నా చాల ఉన్నతస్థితిలో వుండితీరగలరు.

కాంగ్రెసు సోషలిజాన్ని కాదనేగల దని లోకంలోని ఎవ్వరూ ఎప్పుడూ విశ్వసించలేదని కమ్యూనిస్టు నాయకుడు జోతిబసు పకటించుకొన్నా పుచ్చుకోవటం ఆశ్చర్యకరం. ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెసును ప్రజలు ఆమోదించి కమ్యూనిస్టులను నిరాకరించారు.

లోకంలో తలసరి ఆదాయం 1.6 శాతం మాత్రమే పెరిగినదన్న విమర్శకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ ఈ పెరుగుదల అభివృద్ధి దాన్యం తరువాతి అంతి తక్కువకనీసం కాదన్నారు. తలసరి ఆదాయపు పెరుగుదలనుబట్టి మాత్రమే అభివృద్ధిని నిర్ణయించరాదని శ్రీ దేశాయ్ అన్నారు.

పేదలస్థితి అభివృద్ధి కావలసినంత కాలేదని అంగీకరిస్తూ శ్రీ దేశాయ్ 'అయినా నాకనాకలలో నిర్మించలేదు. సోషలిజాన్ని ఒక రోజులో కొనితీరాలటం సాధ్యంకాదు' అన్నారు.

పగరాలలోనూ, గ్రామాలలోనూ ఎల్లెడలా అభివృద్ధి కనిపిస్తున్నదని శ్రీ దేశాయ్ అన్నారు.

పరోక్ష సుంకాలను సక్రమంగా రూపొందిస్తే అవి ప్రగతిశీలత కాగల పని అయిన అన్నారు.

ఖర్చుపన్ను రద్దును సమర్థిస్తూ శ్రీ దేశాయ్ ఆ లోటును సంపదపన్ను పెంచటంద్వారానూ, ఆదాయపన్ను శాతాన్ని పరిరక్షించటంద్వారానూ పూరిచేశామనీ, ఖర్చుపన్ను మీద లభించే 85 లక్షలకు బదులు ఇందువల్ల 4.48 కోట్లు లభించగలదనీ అన్నారు. ఖర్చుపన్ను తప్పించుకోవటానికి ప్రజలు తమ పద్దులలో ధనం చూపటం మానివేశారనీ, అందువల్ల ఆదాయపుపన్ను కూడ తగ్గిపోయిందనీ ఆయన వివరించారు.

కంపెనీలు పెద్ద లాభాలు చేస్తున్నాయనే విమర్శకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ 'అలాంటి అధికలాభాల పరిశీలించేందుకు కంపెనీల పన్ను అధికం చేయటం, ప్రభుత్వ వ్యాపారసంస్థలు సాధించాలని ప్రభుత్వానికున్నదని అన్నారు. అయితే లాభాలు ఆస్థి అన్యాయమనీ అసమంజసమనీ తాము భావించనదనీ తగిన లాభాలకాలు లేకుండా ప్రభుత్వరంగం కానీ పనిచేయలేదనీ, వృద్ధికాదనీ శ్రీ దేశాయ్ అభిప్రాయపడ్డారు. కీలక పరిశ్రమలను ప్రభుత్వరంగానికి ప్రత్యేకించటం ద్వారా సంపదను కొద్దిమంది చేతులో కేంద్రీకృతం కాకుండా చూడవచ్చునని శ్రీ దేశాయ్ అన్నారు.

తూర్పుపాకిస్తాన్‌నుంచి వలస నిరోధం

చర్యలు తీసుకొంటున్నట్లు కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 10: తూర్పుపాకిస్తాన్‌నుంచి భారతదేశం చొచ్చి విరుద్ధంగావచ్చే ప్రజలను అరికట్టే ప్రయత్నాలు తీసుకున్నారా అని జనీయ వ్యవహారాలశాఖామంత్రిని నేను రాజ్యసభలో ప్రశ్నించగా పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సదాశివ్ "పరిమార్చు తగిన కేంద్రాలు పటిష్టమైనవేనని వీటికితోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అవసరమైన చర్యలను తీసుకోదలచినవని చెప్పారు.

ఒక కలకత్తా పత్రికలో ఆ నగరంలోనే 8 లక్షలమంది పాకిస్తానీలున్నారని వేసినవార్త సత్యదూరమని" శ్రీ దాతార్ అన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక కార్య కలాపాలు

కరాచీలో ఆరుగురి అరెస్టు

కరాచి, మే 10: ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే నెపంమీద నేడిక్కడ ఆరుగురిని అరెస్టుచేశారు. వీరందరూ ప్రస్తుతం నిషేధంలోవున్న ఒక రాజకీయపక్షానికి చెందినవారని తెలుస్తోంది.

క్రిందటివారం లాహోర్‌లో ఇదే ఆరోపణలపై 12 మందినిఅరెస్టుచేశారు. రావల్పిండిలో ఒకనిని అరెస్టుచేశారు.

రాష్ట్రపతి పర్యటన

లక్నో, మే 11: ఆంధ్రప్రదేశ్ పట్టభద్రుల సంఘాలు శ్రీ పాధుకుల్ర గ్యాంగ్యాం ఈనెల 16, 17, 18 తేదీలలో కడపజిల్లా పర్యటనలు కొనసాగిస్తారు.

అడ్వాన్సు పొందండి
300, 600 శ 1200బాటి, 50వ.పై, 1 బాటి, 2 బాటిపాపుల ప్రతిలోనూ, రెండు యేండ్లలో తిరిగివెల్లించు పద్ధతిపై పొందండి.
SUJATA (Pri) LTD.,
40 Qutab Road, DELHI.

వికలాంగులకు 1962-'63 లో భారత ప్రభుత్వపు స్కాలర్‌షిప్పులు

అంధులు, చెవిటివారు, వికలాంగులు అయిన విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి, పాంతిక తరువాతి విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను ఛ్యేనిమిత్రం దరఖాస్తులు కోరబడుచున్నవి.

కాలపరిమితి: 1962-63 విద్యాసంవత్సరములో పాఠాలు మొదలుపెట్టినప్పటినుంచి గాని, లేక విద్యార్థి పాఠశాలలో ప్రవేశించినప్పటినుంచిగాని ఏది ఆలస్యమైనదో ఆ తేదీనుంచి ఒక విద్యా సంవత్సరంవరకు. ఆ విద్యార్థి ఒక క్రమాభివృద్ధి చేరుకోవేరకూ, స్కాలర్‌షిప్పులు కొటాయించే ధనం తనిఖీ అయినంత అయినదాకనిబట్టి, ఆ విద్యార్థి సంతృప్తికరంగా విద్యాభ్యాసం చేయడానికిబట్టి ఏటేటా స్కాలర్‌షిప్పు పునరుద్ధరించబడుతుంది.

స్కాలర్‌షిప్పు విలువ, ఆదాయపు పరిమితి 'విద్యార్థులకు సూచనలు' అనే పుస్తకములో ఇవ్వబడినాయి.

అర్హత:

మెడికల్ సర్టిఫికెట్: శ్రీ వివరాలు కూడా విద్యార్థులకు సూచనలు' అనే పుస్తకములో ఇవ్వబడినాయి. దీనిలో వివరించబడిన ప్రమాణాలకు అనుగుణంగా, అర్హులు తాము చెవిటి, గ్రుడ్డి, లేక వికలాంగులమా, కాదా అనే విషయాన్ని ముందుగానే నిర్ణయించుకొని మరి దరఖాస్తు చేయడం మంచిది.

వయస్సు: గ్రుడ్డి, చెవిటి విద్యార్థులకు 16—30 సంవత్సరాల మధ్య; వికలాంగులైన విద్యార్థులకు 12—30 సంవత్సరాల మధ్య వుండాలి.

కనీస అర్హతలు:

ఎకడమిక్ విద్యాభ్యాసానికి: గ్రుడ్డి, చెవిటి విద్యార్థులు పెంట్రిక్యులేషను పరీక్షలో గాని, దానికి పై పరీక్షలోగాని ఉత్తీర్ణులై వుండాలి. కడపటి పరీక్షలో 50% మార్కులు వచ్చి వుండాలి. వికలాంగులైన విద్యార్థులు 7 వ క్లాస్ గాని, అంతకు పైక్లాసు పరీక్షలోగాని ఉత్తీర్ణులై వుండాలి. కడపటి పరీక్షలో 50% మార్కులు వచ్చివుండాలి.

వొకేషనల్ ఎకడమిక్ విద్యాభ్యాసానికి: (ఎ) గ్రుడ్డి, వికలాంగులైన విద్యార్థులు పెంకిక విద్యాభ్యాసానికి దరఖాస్తు పెట్టుకొనడానికి ముందును, లేక దానితోపాటుగా పెట్టిన పరీక్షలో కొంతవరకరిలో ఉత్తీర్ణులై ఉండాలి. (బి) వృత్తివిశిక్షణ: అంధులైన విద్యార్థులు మామూలు పాఠశాలలోగాని, అంధుల పాఠశాలలోగాని, లేక రెండింటిలోనూగాని 8 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

అప్రెంటీసుల శిక్షణ, వృత్తి శిక్షణ: అంధులు, వికలాంగులైన విద్యార్థులు వృత్తి విద్యాలయాలలో గాని, పాంతిక విద్యాలయాలలో గాని ప్రవేశానికి అర్హులై ఉండాలి. అంధ విద్యార్థులు 8 వ తరగతి కూడా ఉత్తీర్ణులై ఉండాలి. చెవిటి విద్యార్థులు మామూలు పాఠశాలలోగాని, చెవిటివారికి విద్యాలు నేర్పే పాఠశాలలోగాని 5 సంవత్సరాలు తప్పని వుండాలి.

పాంతిక, వృత్తి విద్యాభ్యాసానికి: చెవిటివారు, వికలాంగులైన విద్యార్థులు ఈ విద్యాలయాలలో ప్రవేశానికి అర్హులై వుండాలి. పరిగణింపబడిన పాంతిక, వృత్తి విద్యా సంస్థలలో చదువుతున్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

దరఖాస్తులు: ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాతు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఢిల్లీలలో మినహా తక్కిన రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖనుండి పొందవచ్చును. ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాతు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఢిల్లీలలో రాష్ట్ర ప్రభుత్వ పాంతిక సంక్షేమ శాఖనుండి వీటిని పొందవచ్చును. కేంద్రపాలిత ప్రాంతాలైన గోవా, దయ్యూ, డామన్, నగర్‌హవేలీలో ఆయా ప్రాంతాలు చెందిన పరిపాలనాధికారినుండి వీటిని పొందవచ్చును.

"వికలాంగులకు భారత ప్రభుత్వపు స్కాలర్‌షిప్పులు" అనే పుస్తకములో ఈ స్కాలర్‌షిప్పులను గురించి పూర్తి భోగట్టా ఇవ్వబడింది. ఈ పుస్తకాలు భారత ప్రభుత్వ సమరణలను నిర్వహించే అనుమతింపబడిన పబ్లిషర్లవద్ద దొరుకుతాయి.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ: వివిధ రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖ/పాంతిక సంక్షేమ శాఖలకు (కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా) దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ 1962 జూన్ 30

కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖకు నేరుగా పంపబడిన దరఖాస్తులు స్కాలర్‌షిప్పులు ఇవ్వడానికి పరిగణింపబడవు.

ఈ స్కాలర్‌షిప్పులు ఇవ్వబడిన విద్యార్థులపేర్లు 1962 సెప్టెంబరు మాసములో ప్రకటింపబడతాయి. ఈ లోపుగా వ్యక్తిగతముగా ప్రాపే ఉత్తరాలకు సమాధానం ఇవ్వబడదు.

DA 62196

బంజర్ల సత్వర పంపిణీ రాష్ట్రవ్యాపితంగా ఉద్యమం

ఆంధ్రప్రదేశ్ కిసాన్ కార్యవర్గ నిర్ణయం

హైదరాబాద్, మే 11: ప్రభుత్వ బంజర్ల పంపిణీ త్వరగా జరిపించుటకు తెలంగాణా ప్రాంతములో వ్యవసాయ భూముల విక్రయాలను చట్టబద్ధము చేయుటకు బడ్జెటు సమావేశములో శాసనము చేయించుటకుగాను రాష్ట్రవ్యాప్తముగా ఉద్యమం ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్‌సభ కార్యవర్గము నిర్ణయించింది.

ఈ నెల 7,8 తేదీలలో ఇక్కడ జరిగిన సమావేశములో రైతులపైన, పారిశ్రామిక జనముపైన పన్నులభారము ఎక్కువ అయినందుకు తీవ్ర ఆందోళన చేయాలనికూడా తీర్మానించారు.

నదీజలాల వివాదము సందర్భముగ ప్రభుత్వము మొండికగా వ్యవహరిస్తున్నందుకు కార్యవర్గముఅనుమతి పల్లడించి మెరకువగా వుండవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పోరంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలనీ కేంద్రాన్ని కోరారు.

పరిశ్రమలతోపాటు వ్యవసాయానికి కూడా దెబ్బ తగులుతున్నందున తెలంగాణా ప్రాంతములో 20% విద్యుత్ కోతపట్ల కార్యవర్గము తీవ్ర ఆందోళనను వ్యక్తపరిచింది. ఈ సందర్భముగ దూరాలోచన లేకుండా వ్యవహరించినందుకు ప్రభుత్వమును కార్యవర్గము వారు విమర్శించారు.

పేరేరు జలవిద్యుత్ పథకము, కొత్తగూడెం థర్మల్ కేంద్రముల నిర్మాణమును త్వరగా పూర్తి చేయించాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను కోరుతూ కార్యవర్గము మరొక తీర్మానము చేశారు.

హైదరాబాద్ నగరంలో మధ్యతరగతి, చిన్నతరహా పరిశ్రమల కేంద్రాల ఏర్పాటుకు అలోచించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

డాంబరు, బజారీ పరకు తెలంగాణాలో తక్కువ ధరకు లభించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కలకత్తా 'ఆంధ్రస్కూలు' రు 5 వేలు విరాళం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహాయం

హైదరాబాదు, మే 9: కలకత్తాలోని కిడ్డర్‌పూరు ప్రాంతంలో గల ఆంధ్ర పాఠశాల భవన నిర్మాణ నిధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు 5,000 లను విరాళంగా మంజూరు చేసింది. కలకత్తా కార్పొరేషన్ వారు ఈ నిధిలోనుండి ఇచ్చిన స్థలంలో సుమారు రు 45,000 ల ఖర్చుతో ఈ భవనం నిర్మింపబడుతుంది.

పాఠశాల నిర్వాహక సంఘ కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్రనంద్ద చౌదరి నిన్న యిక్కడ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారిని కలుసుకొని భవనం పూర్తవడానికి కలసిన అదనపు సహాయమును మంజూరు చేయవలసినదిగా అభ్యర్థించగా వారి విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించి తగు సహాయమును చేయుటలకు మంత్రి హామీ యిచ్చారని తెలుస్తోంది.

[కేంద్ర 4 వ పుటలో తొలివరుసలో]

వాలేరులో గవర్నరు వేసవి మకాం

హైదరాబాద్, మే 10: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, శ్రీమతి లలితాసచార్ మే 15 నుండి 30 వరకు వాల్తేరులోని వేసవి విడిదిలో మకాం వుంటారు.

జూన్ 6 వ తేదీన రాష్ట్రపతి భవనంలో జరిగే వేడుకలలో 8, 9 తేదీలలో రాష్ట్రపతి భవనంలో జరిగే వేడుకలలో పాల్గొన్నారు. హరిద్వార్, ఋషీకేష్, డెహ్రాడూన్ పర్యటించి జూన్ 11 వ హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

విలోద ప్రదర్శనల పన్నుపై సర్వాన్ సీలింగ్ పరిశీలనకు దెబ్బ

దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 10: న్యూఢిల్లీలోని ఫిలిం పరిశ్రమకు ప్రతినిధులు పరూ చేశారు ఫిలిములపై వినోదపుపన్ను ప్రదర్శనపు పన్ను పేర సర్ చార్జి విధించే అధికారమును రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన చట్టమునకు తీవ్ర అసంతృప్తిని తెలిపారు.

దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి ఆధ్వర్యమున శాంతి థియేటర్‌లో జరిగిన ఈ పరూ చేశారు శ్రీ ఎ. యల్. శ్రీనివాసన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. (ఈ సమావేశమును న్యూఢిల్లీ శాసనసభ గతి డిసెంబరులో ఆమోదించారు.)

శ్రీ వి. వాగిరెడ్డి పరూ చేశారు ప్రారంభిస్తూ ఈ తీర్మానముద్వారా ప్రాంతీయ ప్రభుత్వాలు వినోదపు పన్నుపై 10% ప్రదర్శనపు పన్నుమీద 800% వరకు సర్ చార్జి విధించే విశృంఖలాధికారం ఇవ్వబడిందనీ, దీన్నుబట్టి పరిశ్రమకు ఎంత నష్టం వస్తుందో ఊహించగలరనీ అన్నారు.

1960-61 లో న్యూఢిల్లీ నగరములోనే ఈ పన్నులద్వారా మొత్తము గా 80 లక్షల ఆదాయం లభించింది, కాగా శాసనమును అమలుజరిపితే ఒక్క న్యూఢిల్లీలోనే వినోదపుపన్ను ఆదాయం 94 లక్షలకు, ప్రదర్శనపు పన్ను ఆదాయం 8½ లక్షలకు పెరుగుతుంది. అంటే అసలు పన్నుక్రింద వసూలుఅయ్యే మొత్తములో 60% కు పైగా సినిమాలనుండే మాత్రమే చేయుటకు కార్పొరేషన్‌కు అవకాశము లభిస్తుంది. అయితే సర్ చార్జి వసూలును ప్రారంభించనందుకు కృతజ్ఞతా తెలుపుతున్నారు.

ఈ శాసనము ఫిలిం పరిశ్రమపై దాడిచేయటమే. ఫిలిం పరిశ్రమ జాతీయం చేయడం అంటే నిర్మాతలు బాధామయిక్తిగా భావిస్తున్నారు. పాశ్చాత్య దేశాలలో పరిశ్రమలు పన్నులు ఇచ్చి ప్రభుత్వాలు ఫిలిం పరిశ్రమను ప్రోత్సహిస్తూ వుంటాయి. కనీసము ఈ శాసనమును అమలు జరుగవలదని స్థానిక సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాను." అని శ్రీ వాగిరెడ్డి చెప్పారు.

శ్రీ ఎ. యల్. శ్రీనివాసన్ ఈ శాసనమును 'నిరంకుశచర్య' అని చెప్పారు.

"ఈ సర్ చార్జి విధింపువలన మొత్తం సమాజంలో 88% పన్నుక్రింద బాధితులనదనీ, అందువలనే పన్నుల విధానమును ఒకపద్ధతిలోకి తీసుకొనిరావాలని కోరుతున్నట్లు" శ్రీ శ్రీనివాసన్ చెప్పారు.

అతనితరువాత జరిగిన చర్చలో శ్రీయుతులు సి. పుల్లయ్య, ఎ. రామయ్య, ఎస్. డి. సుందరం, జి. ఉమాపతి పాల్గొన్నారు.

ఉదయం, సాయంత్రం ఇద్దరు స్త్రీలతోసహా ముగ్గురు 'కొత్తగా వచ్చే కళాకారులకు అవకాశాలు చూపించాలని కోరుతూ' నల్లజండాల ప్రదర్శనము చేశారు.

కిరాణా వర్తకసంఘం

రాజమండ్రి, మే 7: రాజమండ్రి కిరాణా వర్తకసంఘ వార్షిక సమావేశము నిన్న సాయంత్రం వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ చేతి రామమోహనరావు అధ్యక్షతన జరిగినది. సంఘాధ్యక్షుడు శ్రీ కోదాటి నిరంజనరావు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కిరాణా వర్తకసమాఖ్య అధ్యక్షులు శ్రీ బొండాడా మూర్తయ్య సమావేశాన్ని ప్రారంభించారు. శ్రీ పెండ్యాల లోకనాథం మాట్లాడుతూ ఆహార కల్తీ నేర నిరోధక చట్టముక్రింద కల్తీ చేసిన వారొక అయితే అమాయకులే వచిల్లర వర్తకులను శిక్షించే పద్ధతి ఎక్కువ అయిందన్నారు. పర్యాత్రి నెల్లూరువాడ సుబ్బారావు, దాసరి సుబ్బారావు, దాసరి సత్యనారాయణ, సుంకరి ముసలయ్యగార్లు ప్రసంగించారు. ప్రస్తుత కార్యవర్గమునే తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

(స్వ. వి.)

ఆహ్వానం తిరస్కృతికి చైనా ఆశ్చర్యం

భారత ప్రభుత్వధోరణి మొరటుగా ఉందని వ్యాఖ్య

హాంకాంగ్, మే 10: 'మే డే' ఉత్సవాలలో పాల్గొనవలసిందని చైనా భారత కార్మికసంఘ ప్రతినిధులకు పంపిన ఆహ్వానాన్ని తిరస్కరించినందుకు ఆశ్చర్యం వెల్లడిస్తూ చైనా భారత్ కొత్తలేఖ పంపించింది. ఈ విషయాన్ని సమర్థించిన చైనా వార్తాసంస్థ చేదు నల్లడించింది.

ఈ ఆహ్వానాన్ని అఖిల చైనా కార్మికసంఘాల సమాఖ్య భారత విదేశాంగశాఖకు పంపింది. ఇందులో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును మే దినోత్సవాలకు ప్రతినిధులను పంపమని ఆహ్వానించింది. అయితే భారత ప్రభుత్వాన్ని చైనా దురాక్రమణ చేసినందుకు భారత ప్రతినిధులను చైనాకు పోవలసియుమని భారతప్రభుత్వం సమాధానమిచ్చినట్లు సమర్థించిన వార్తాసంస్థ నల్లడించింది.

ఈ సమాధానం చైనా పై అభాండాలు వేస్తూ అమర్యాదకరంగానూ మొరటుగానూ ఉన్నందున ఆశ్చర్యాన్ని తీవ్ర విచారాన్ని కలిగించిందని చైనా మే 8 వ తేదీన భారత్ కొత్తలేఖ పంపిందనికూడా ఈ వార్తాసంస్థ నల్లడించింది.

ఫ్రాన్సులో సైనికుల సంఖ్య తగ్గింపు

సాయుధబలాల మంత్రిత్వ శాఖ వెల్లడి

పారిస్, మే 10: వచ్చే సంవత్సరం నిర్బంధంగా సైనికులను చేర్చుకునే కాలంలో సైనిక సంఖ్య బలాన్ని 2 లక్షలకు తగ్గించడానికి నిశ్చయించినట్లు ఫ్రాన్సు సాయుధబలాల మంత్రిత్వశాఖ నేడు వెల్లడించింది.

దీనితోపాటు నిర్బంధ సైనిక శిక్షణ కాలాన్ని 1963 మే 1 నుంచి 18 నెలలకు తగ్గించడానికి కూడా నిశ్చయించినట్లు తెలుస్తోంది.


రూ 8.50
రూ 9.95
రూ 11.50
రూ 14.95
వేసవి రోజుల్లో

గంటల పంచాంగం

శ్రీశుభకృన్నామసంవత్సరం వైశాఖ శు॥ అష్టమి
1962 సం॥ మే 12 శనివారం
ఈ॥ అష్టమి ఉ. 7-22; మఘ రా. 3-11; వర్జ్యం సా. 1-42 ల 3-30 కు.
శు॥ నవమి మే 13 ఆదివారం
ఆ॥ నవమి సా. 9-50; పూర్వఫల్గుణి పూర్తి; వర్జ్యం సా. 12-12 ల 2-1 కు.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొకరించిన
పరపక్ష యుత్రియము తన కుపయంబున కగు దా
తారుంబు నవి సేయనునికి
పరాయణము పరమధర్మపథకుడు శెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామసంవత్సరం వైశాఖ శు॥ అష్టమి
శనివారం

మొరార్జీ వాదం

బడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఒక విచిత్రమైన వాదాన్ని ప్రతిపాదించారు. పన్నులు వేయడంవల్ల ధరలు పెరగవన్నది ఈ వాదం సారాంశం. అందుకు ఆయన అగ్గిపెట్టెను ఒకదాన్ని లోక్‌సభలో ప్రదర్శించి, దానికి తాను 6 పైసలుమాత్రమే ధర చెల్లించానని, అందువల్ల ధరలు పెరగలేదని ప్రతిపక్షులను పూర్వపక్షం చేయడానికి ప్రయత్నించారు.

కాని ఆర్థికశాస్త్రం అగ్గిపెట్టె ప్రదర్శనం అంత లక్ష్యమైనవిషయం కాదు. ఆ అగ్గిపెట్టెకూడా నిజానికి (ఢిల్లీలో ఏమోగాని) మద్రాసులో 5 పైసలకు అమ్మాలి. ఆ పెట్టె వెనుక ధర అయిదునయాపైసలు అని వేసివుంది. కాని అంతా దానికి 6 నయాపైసలు ధర చెల్లిస్తున్నారు. అనగా ఒక పైసా ఎక్కువ చెల్లిస్తున్నారు. కాబట్టి 'అగ్గిపెట్టె వాదం', ఈ సందర్భంలో నిరుపయోగం, అంతకంటే ఇతరమైన ఉపపత్తిని దేనినైనా ఆయన ప్రదర్శించి వుండివుంటే బాగా వుండేది.

ఆయన అవని చేయలేదు. సరిగదా పల్లెలలో, పట్టణాలలో అంతానుఖంగావున్నట్లు తాము పరిశీలించగా తేలిందన్నారు. ఇది ఇంకో అర్థంలేనిమాట. వీరుఎంతమందిని పరిశీలించారో? వారు ఏయేవర్గాలవారో? ఇది అచ్చు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆమధ్య చేసిన "చౌకాలు" వాదంలాగే వుంది. తనకు కన్పించినవాళ్లంతా చౌకాలు చేసుకు కనబడ్డారు గనుక, దేశం అంతా అభివృద్ధిఫలితాలను సమంగా అనుభవిస్తూ బాగా వున్నదని ఆయన అప్పటిలో అన్నారు.

ఇట్టి ఉదాహరణలతో అభివృద్ధిని నిరూపించడం రాజకీయం అయితే కావచ్చుగాని ఆర్థికశాస్త్రంమాత్రం కాదు. ఆర్థికశాస్త్రంప్రకారం ఆర్థికవేత్తలు ముఖ్యంగా, డా॥ మెనాయ్ ప్రభృతులు (వారు ఏవిధంగానూ కమ్యూనిస్టులుకాదు) లెక్కప్రకారం దేశంలో ప్రణాళికాపద్ధతి అభివృద్ధికృషి ప్రారంభించిన తర్వాత, ప్రజల జీవితం మరింత భారంఅయిపోయిందేగాని చేలిక పడలేదు. ఇందుకు (1) చేతులో డబ్బులేకుండా పెట్టుబడులు పెట్టడం, అందుకోసం డబ్బు ప్రకోటడం (2) లోటు బడ్జెట్‌లు వేయడం కారణాలుగా ఈ ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. అంతేగాక చాలామంది ద్రవ్యం పెగుతున్న నిష్పత్తిలో వస్తూత్పత్తి పెరగడంలేదని, అందువల్లకూడా ద్రవ్యోల్బణం సంప్రాప్తమై వస్తువులధరలు పెరిగి ప్రజల జీవితం భారం అవుతున్నదనీ అంటున్నారు. ఈ కారణాలవల్ల 1962 ప్రారంభం అయిననాటికి ధరలు పూర్వంకన్నా 4.8 రెట్లు పెరిగినట్లు లెక్కవేశారు. ఈ పెరగడం అబద్ధంకాదు. ఎందుచేతనంటే కేంద్రప్రభుత్వం కూడా ఈమధ్యనే తనక్రింద పని చేస్తున్న ఉద్యోగుల భత్యాలను, జీవనవ్యయ సూచి పెరిగిందని చెప్పి పెంచివున్నది. అట్టి సందర్భంలో ఆర్థికమంత్రి ధరలు పెరగలేదని పన్నులు విధించడంవల్ల అవి పెరగవని వాదించి లాభం ఏమిటి?

దేశంలో ప్రవర్తిల్లుతున్న యదార్థ ఆర్థిక పరిస్థితులను గుర్తించి, ఆ పరిస్థితులు ఆధారంగా కేంద్రప్రభుత్వం ఈ అన్నివిషయాలను గురించి ఆలోచించవలసి వుంటుంది. అట్లా ఆలోచించే ఈ పన్నులు విధించామని ఆర్థికమంత్రి వాదిస్తున్నారుగాని యదార్థ పరిస్థితులు వారి వాదాన్ని సమర్థించడం లేదు. ప్రణాళికలను అమలుజరపడంకోసం పన్నులు వేయక తప్పదంటున్నారు. కాని ఆ ప్రణాళికలు ఇంతవరకు అమలుజరుపగా ప్రజలకు కల్గినలాభం ఏ మాత్రమో ఎవ్వరూ విచారించడం లేదు. జాతీయ ఆదాయం పెరిగింది; నిజమే; అది ఎట్లా వినియోగపడుతున్నది? ప్రధానమంత్రి ఆమధ్య ఈవిషయాన్ని విచారించేందుకు ఒక సంఘాన్ని వేస్తామనికూడా అన్నారు. ఇప్పుడు అంతా ఆ విషయం మరిచిపోయారు. అంటే అర్థం, పరిస్థితులు మనం అనుకున్నట్లు ఏర్పడడంలేదు సరికదా విపరీతంగా వుంటున్నాయి. ఆ విపరీత్యమే బడ్జెట్‌లలోను, బడ్జెట్ ప్రసంగాలలోను ప్రత్యుత్తరాలలోను ప్రతిబింబిస్తున్నది.

అమెరికా ఫిలిప్పీన్స్ సంబంధాలకు గండం

యుద్ధ నష్టపరిహారపు బిల్లుకు కాంగ్రెస్ తిరస్కృతి: కెనెడీ విమర్శ

వాషింగ్టన్, మే 11:

ఫిలిప్పీన్స్‌కు యుద్ధనష్ట పరిహారంగా 73 మిలియన్ డాలర్లు చెల్లించేందుకు ఉద్దేశించిన బిల్లును అమెరికా పార్లమెంటు దిగువసభ నిన్న నిరాకరించింది.

దీనితో ఉభయదేశాలమధ్య సంబంధాంధవ్యాలు దెబ్బతింటాయనే భయం వ్యాపించింది.

171 ఓట్లు అనుకూలంగానూ, 201 ఓట్లు ప్రతికూలంగానూ పడి బిల్లు వీగిపోయిన వెంటనే ప్రభుత్వం వుపసంహరణల ప్రతిపాదనను సభముందు వుంచింది.

అధ్యక్షుడు కెనెడీ తమ భవనంనుంచి ఒక ప్రకటనచేస్తూ, ఫిలిప్పీన్స్ పట్ల అమెరికాకుగల నైతిక బాధ్యతను అర్థం చేసుకొనకపోవటం, బిల్లు ఉద్దేశాన్ని గ్రహించలేకపోవటమే ఈ నిరాకరణకు కారణమనీ, వచ్చే జనవరిలో దిగువసభ మళ్లీ సమావేశమయినప్పుడు బిల్లు మళ్లీ ప్రతిపాదించబడుతుందనీ అన్నారు.

ఫిలిప్పీన్స్ అధ్యక్షుని వ్యాఖ్యానం

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు దియోసదాదో మచపగల్ ఇది చాలా దురదృష్టమని వ్యాఖ్యానించారు. ఈ దృష్ట్యా ఉభయదేశాల సంబంధాంధవ్యాలను మదింపువేసుకుపోవలసిందుకు మంత్రివర్గాన్ని ప్రత్యేకం సమావేశపరుచుతున్నామని కూడా అన్నారు.

శ్రీ మచపగల్ వచ్చేమాసం అమెరికా వెళ్లివస్తారు. ఇందువల్ల ఆ ప్రయాణం ఆగిపోవచ్చునని ఆయనకు నమ్మకస్తులైనవారు అన్నారు.

అయితే వాషింగ్టన్‌వర్గాలు మాత్రం అది జరగకపోవచ్చునని నే అంటున్నారు. అధ్యక్షుడు కెనెడీ రాత్రి ఫిలిప్పీన్స్ అధ్యక్షునికి వ్యక్తిగతంగా ఒక సందేశం పంపుతూ, జరిగినదానికి విచారం వెల్లడించారట.

వాషింగ్టన్‌లోని ఫిలిప్పీన్స్ రాయబారికి, సంప్రతింపుల నిమిత్తం మనిలా ప్రయాణానికి సిద్ధంగా వుండవలసిందని వుత్తరువులు వచ్చినట్లుకూడా తెలిసింది.

అమెరికా ఫిలిప్పీన్స్‌కు యుద్ధనష్ట పరిహారం చెల్లించాలని, అమెరికా ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంఘం మే సిఫార్సు చేసివుంది. ఆసంఘం 1946-51 సంవత్సరాలమధ్య పనిచేసివుంది. ఆ సిఫార్సు ననుసరించి చాలాకాలంచెల్లించారు. మొత్తంలో ఇక 22½ శాతం మాత్రమే చెల్లించవలసి వుంది. ఈస్థితిలో ఈతంటా వచ్చిపడింది.

మధుర, మే 8: తిరుచిరాపల్లి నుండి మధురవరకే 115 నంబరు పాసింజరుబండి ఇంజను చక్రాలు పీడపట్టి వదలనానే రాత్రి పట్టాలు తప్పాయి. పీడపట్టి ఇక్కడికి డిండిగల్-మధుర శక్షన్‌లో 20 మైళ్లలో వుంది. ఎవరికీ ప్రమాదము సంభవించలేదు.

కాశ్మీరు సరిహద్దులపై చైనా-పాక్ ఒప్పందం

శ్రీ నంబూద్రిపాద్ విమర్శ

త్రివేంద్రం, మే 7. యావత్ కాశ్మీరు భారతదేశానికే చెందుతుందనీ ఆ పరిహద్దులపై సంప్రతింపులు జరపటానికి ప్రపంచంలో ఏ ఇతర రాజ్యానికి హక్కు లేదని నేడు కమ్యూనిస్టు పక్ష ప్రధాన కార్యదర్శి, శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాద్ పత్రికాగోష్ఠిలో చెబ్పుడిచేశారు.

పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్, చీనీ యాంగ్ లమధ్య సరిహద్దుల ఏర్పాటుకు సంప్రతింపులు జరపటానికి పాకిస్తాన్, చైనాలు అంగీకరించాయన్న ప్రకటనపై వారి వ్యాఖ్యానం చేశారు. శ్రీ నంబూద్రిపాద్ ఢిల్లీలో జరిగిన కమ్యూనిస్టు పక్షం జాతీయసమితి సమావేశంలో పాల్గొనని నేటివుదయమే ఇదటికి తిరిగివచ్చారు.

గోవా సైనిక గవర్నర్ సన్మాన సభాస్థలిలో బాంబు పేలుడు

ఒకనివృతి: నలుగురికి గాయాలు

పాంజిమ్, మే 10: నేటివుదయం వాస్కోడాగామా వద్దకల పురపాలక సంఘం కార్యాలయం హాలులో ఒక బాంబు పేలగా ఒకరు మరణించారు; ఇద్దరు స్త్రీలతో సహా మొత్తం నలుగురు గాయపడ్డారు.

గోవా సైనిక గవర్నర్ గౌరవార్థం ఏర్పాటైన విందు ఆహాలో జరుగబలసి యున్నప్పటికి ఈసంఘటనవల్ల భయం చెలరేగి ఆరుబయల్లో జరుపబడింది.

పేలుడువల్ల భవనంలో కొంత భాగం దగ్ధమయ్యింది.

వుదయం 7.30 గంటలకు పురపాలక సంఘం పనివారు 5 గురు ఆహాలును వూడ్చుతూవుండగా ఈ ప్రమాదం జరిగిందని వారిలో ఒకరు మరణించారని అధికారవర్గాలు తెల్పాయి. పేలుడు బాంబువల్ల సంభవించలేదని ఒక పేలుడు పదార్థంవల్ల సంభవించిందని తిర్వాతి అధికారవర్గాలవారు తెల్పారు.

గాయపడ్డవారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

విందు ముగిశాక సైనిక గవర్నర్, మేజర్ జనరల్ కాండెత్ పాడైన భవనాన్ని సందర్శించారు.

అటుపై వారు గోవా బ్రాంచి మజగాన్ నౌకాశ్రయాలు రైల్వే కార్యాలయాలు ప్రభుత్వ డిస్పెన్సరీని సందర్శించారు.

ఒరిస్సాలో కమ్యూనిస్టుల సత్యాగ్రహోద్యమం

మరొక 20 మంది అరెస్టు

పైపూర్ (ఒరిస్సా), మే 7: నేద్యప్రభుత్వములను మూటిమాటికి మూగుస్తున్నందుకు కొండజాతులపై రాష్ట్ర ప్రభుత్వం నమోదుచేసిన కేసులను వుప సంహరించుకోవాలని కోరుతూ కమ్యూనిస్టుపక్షం ప్రారంభించిన సత్యాగ్రహోద్యమం సందర్భంలో నేడు పైపూర్, కోరపుట్ జిల్లాలోని నారంగ్‌పూర్‌లలో మరొక 20 మంది అరెస్టు చేయబడ్డారు.

అరు రోజులుగా జరుగుతున్న ఈ వుద్యమంలో ఇంతవరకు మొత్తం 222 మంది అరెస్టు చేయబడ్డారు. వారిలో ముగ్గురు స్త్రీలు కూడా వున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పలామి జిల్లాలో లేకుండా కొండజాతులకు బంజరు భూములను పంచిపెట్టాలని కూడా కమ్యూనిస్టుపక్షం కోరుతున్నది.

కోరాపుట్ జిల్లా పదిమాత్ర ప్రాంతాలలోని కొండజాతుల కొండ పిటాలు ప్రజలకు పెద్ద అరణ్యాలకు నిప్పంటించి వాటిని సేద్యానికి అనువుగా చేసుకున్నారు.

కొనగాటిపల్లిలో 178 ఇళ్ళు దగ్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 9: ప్రొద్దుటూరు తాలూకాలోని కొనగాటిపల్లి గ్రామంలో ఏప్రిల్ 30 న 178 పాకలకు నిప్పంటుకొని దగ్ధమయినట్లు ఇక్కడికి చేరిన వార్తలద్వారా తెలుస్తోంది. లక్ష రూపాయల నష్టం సంభవించి యుంటుందని అందనా వేస్తున్నారు.

లక్ష్మియమ్మ అనే అవిడ తినయింటిలో వంట చేసుకుంటూండగా పొయ్యిలోని మంటలు ఇంటి చూరుదాకా యెగసి తాటాకులు అంటుకొంది. అలా చుట్టుప్రక్కల ఇళ్లకుకూడా ప్రాకి 178 ఇళ్లు తగలబడి పోయినాయి.

230 మంది టికెటులేని రైలు ప్రయాణీకులు

ఒంగోలు స్టేషన్‌లో పట్టివేత

ఒంగోలు, మే 7: దక్షిణ రైల్వే చీఫ్ టికెట్ ఇన్స్పెక్టరు శ్రీ పులి రామమూర్తి, తమ సిబ్బందితో మఫ్టీలో వచ్చి ఒంగోలు రైలు స్టేషనులో ఈ నెల 5 వ తేదీ టికెట్లులేని 230 మంది రైలుప్రయాణీకులను పట్టుకున్నారు. వారినుండి రు 950 వసూలు చేశారు.

(స్వ. వి.)

హైదరాబాదు, మే 11: కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పీరవల్లి గ్రామంలో 8 వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే ప్రతిపాదనను ఎలక్ట్రిసిటీబోర్డు చీఫ్ ఇంజినీరు ఆమోదించి తత్సంబంధమైన పనులకై రూ. 35,200 లను కేటాయించారు.

రాజర్షి రాజేంద్రప్రసాద్

12 ఏళ్లు రాష్ట్రపతిగా పనిచేసి భారత ప్రజల అపార ఆదరాభిమానాలను చూరగొన్న డా॥ రాజేంద్రప్రసాద్ రేపు పదవీ విరమణ చేస్తున్నారు. —సం.)

"శుద్ధమను నిర్మలమైన నిరాడంబర సౌజన్యము, సువిశాలదృక్పథము నిష్కళంక శీలము, రాష్ట్రపతి పదవికి ఒక ప్రత్యేకతను ఆపాదించాయి. భారత రిపబ్లిక్‌లోని అత్యున్నతునిగా తమ కర్తవ్య నిరతి, త్యాగశీలము, చిత్తశుద్ధి అత్యున్నతమైన ఆ పదవికి సైతం ఒక నూత్నశోభను చేకూర్చాయి" అని భారత రాష్ట్రపతి: కర్మయోగి, బాబూ రాజేంద్రప్రసాద్‌కు పార్లమెంటు తోలిప్పించింది.

మహాత్ముని చేత "రాజకీయాలలో పెద్దమనిషి" అని కొనియాడబడిన యీ మహాపురుషుడు మే 18 వ పన్నెండు సంవత్సరాలతిర్వాత అస్తమించి, పదవీ విరమణ చేయనున్నారు.

బాబూ రాజేంద్రప్రసాద్ బహు సౌమ్యుడైన నిర్మలమైన మనస్వియు, నిండైన హృదయసంపన్నుడు. ఆయనలో మితవాదదృక్పథం లేకపోలేదు గాని అది సమయము వచ్చినప్పుడు, సదాశయ పోరాట సమయమైనప్పుడు మాత్రంకాదు.

దృఢసంకల్పము చిత్తశుద్ధిగల రాజేంద్రబాబు బహు సౌమ్యుడైనప్పుడు గాను, వివేకమూర్తిగాను, లజ్జాభరితుడై వుండేవారు. ఆయన జన్మస్థలం బీహారు రాష్ట్రంలోని సారన్ జిల్లాలోని జెరాదీ గ్రామం. కాయస్థకులంలో జన్మించిన బాబూ రాజేంద్రప్రసాద్‌కు తొలిపాఠశాలా మాత్రం ఉర్దూ పర్షియన్ భాషలలోనే లభ్యమైంది. ఆయన తొలి ఉపాధ్యాయుడు మౌల్వీ. మెట్రిక్ లేకను తిరువాతి బాబూ కలకత్తా విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం కొనసాగించారు. ఎమ్. ఎల్. పట్టా పుచ్చుకున్నారు. ఆయన అన్నితిరగళులలోను అగ్రశ్రేణిలో నే ఉత్తీర్ణులయ్యారు.

పోరాటంలో ఆయనపాత్ర

బెంగాలువిభజనను ఆయన వ్యతిరేకించి ఉద్యమంలో పాలొన్నారు. బీహార్ విద్యార్థుల సమావేశం స్థాపించిన దాయనే. అంతేగాక ఆ సమయంలో జనోద్యమాలకు స్ఫూర్తి ఆయన. తొలుతి ఆయన కొంతకాలం ఉపాధ్యాయవృత్తి కొనసాగించి పిదప ప్రాక్టీసు పెట్టారు. కొంతకాలం రోజుల్లోనే ఆయన న్యాయవాదివృత్తి విజయవంతమైనది. ఈయన ప్రతిభా ప్రజ్ఞ సంపత్తికి అచ్చెరువొందింది, శ్రీ అశుతోష్ ముఖర్జీ కలకత్తా విశ్వవిద్యాలయం న్యాయశాఖకు ప్రొఫెసర్‌గా రమ్మని ఆహ్వానించారు. కూడా. కాని ప్రజాసేవ ఆయనను చేరుకొని పిలిచింది. ఉద్యమాన్నాయన అందుకున్నాడు. చంపారన్‌లో ఇండిగో రైతులను నీలిమందు ఉత్పత్తిదారులు రైతులనుండగండ్లపాలుచేయడం ఆయన సహించలేకపోయారు. గాంధీజీ ఆ తిరుగుబాటులో పనుపుతున్న సత్యాగ్రహోద్యమంలో రాజేంద్రబాబు భాగస్వామి అయ్యారు. అందుకాయన వ్యవసాయశాస్త్ర పరిజ్ఞానంకూడా ఉపయోగించారు.

ఈ ఆందోళనలలోనే ఆయనకు జాతీయ బాపూజీతో సన్నిహితి బాంధవ్యం కుదిరింది. ఆజీ ఆయనను గాంధీజీ అంతరంగికులలో ఒకరినిగా చేసుకున్నది. అటు తిర్వాతి శ్రీరాజేంద్రబాబు లేకుండా బాపూజీ ఏ వుద్యమాన్నీ రూపొందించలేదు అంటే అతిశయోక్తి కాదు.

ఒక రచయిత

బాపూజీ ఆయనకు ఎంతో ఆప్తుడు. తిర్వాతి ఆయన అనారోగ్యంగా వున్నా 1934 లో భారతి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. ఈ పదవి అటుతిర్వాతి పైతం ఆయనను మరి రెండుసార్లు వరించింది.

తొలి అధ్యక్షుడు

1947 లో ఆయన భారత రాజ్యాంగ సభ మూల్యరత్నం; పరిపూర్ణవ్యక్తి. పరిషత్ అధ్యక్షుడుగా ఎన్నికలయ్యారు.

అటు తిర్వాతి 1950 నుంచి భారత రిపబ్లిక్ రాష్ట్రపతిగా అత్యంత సమర్థవంతంగా అత్యంత ఉన్నతమైన యీ పదవిని నిర్వహించారు. ఆయన పరిపూర్ణవ్యక్తి; కేశధిక్తుడు-ఆయుర్వేదము, జ్యోతిషము మొదలు, పంచాయితీరాజ్ వరకూ అన్నిరకాల సంస్కృతి పూర్వక విషయాలలోను ఆయనకు ఆసక్తి వున్నది.

దేశంలోని కొన్ని విశ్వవిద్యాలయాలు ప్రతిపత్తులకూడా ఆయనలో అందోళన కలిగించాయి. అందుకనే ఆయన కొత్త పార్లమెంటుకు సామ్యవాద పరిణతులను ఏర్పాటుచేసి దేశపైక్యతకు సంఘటిత శక్తుల పెంపుదలకు ప్రాధాన్యమివ్వమని చెప్పారు. భాషావారులకు దేశ ఐక్యత ఎంత అవసరమో ఆయన తెలియజేశారు.

ఆశ్రమం

పదవీవిరమణానంతరం ఆయన పాట్నాలోని సదాకత్ ఆశ్రమానికి వెళ్లారు. ఇదివరకు ఆయన వ్యాతిరేక్రోద్యమం రోజులో భారతీయ విద్యాపీఠాన్ని అక్కడ్నుంచే నిర్వహించారు.

ఎక్కడవున్నా ఆయన దేశానికి 1962 లో ఆయన భారత రాజ్యాంగ మూల్యరత్నం; పరిపూర్ణవ్యక్తి.

మండల ప్రాతిపదికపై అణ్వస్త్ర అజ్ఞాయితీ సంఘం ఏర్పాటు

అమెరికా సూచనకు రష్యా తిరస్కృతి: చాలా ప్రమాదకరమయినదని హెచ్చరిక

జెనీవా, మే 10: అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధాన్ని అజమాయిషీ చేసేందుకు మండల ప్రాతిపదికపై అంతర్జాతీయ సంఘాన్ని నియమించాలని అమెరికా చేసిన ప్రతిపాదనను రష్యా నేడు త్రోసిపుచ్చింది.

ఈ ప్రతిపాదనను బ్రిటన్ బలపరిచింది 17 రాజ్యాలసభలో రష్యా ప్రతినిధి శ్రీ వెలిరియన్ జోరిన్ మాట్లాడుతూ ఈ ప్రతిపాదన నిష్ప్రయోజనకరమైనదే కాక చాలా ప్రమాదకరమయినదని పేర్కొన్నారు.

సభను జూన్ 1 వాటికి వాయిదా వేసి రెండు నెలల తరువాతి న్యూయార్కులో సమావేశం జరపాలని శ్రీ జోరిన్ అనధికార పూర్వకంగా ప్రతినిధులకు చేసిన సూచనను నేడు అసలు ప్రస్తావించనేలేదని తెలుస్తోంది.

భారతి ప్రతినిధి శ్రీ అర్థర్‌లాల్ అడిగిన ప్రశ్నకు శ్రీ జోరిన్ సమాధానమిస్తూ, సైనికదళాల సంఖ్యాబలాన్ని తగ్గించడం మొదలయిన విషయాలపై అమెరికా రష్యాల భావాలు చాలా దగ్గరలో వున్నాయని చెప్పారు. అయితే నిరాయుధీకరణ మొదటి దశలోనే అణ్వస్త్ర రవాణా వాహనాలను, విదేశీ స్థావరాలను రద్దు చేయాలని పునరుచ్చరించారు.

అణ్వస్త్రాల మొత్తం నిషేధికి రష్యా చెప్పిన అభ్యంతరాలను పురస్కరించుకునే మండల ప్రాతిపదికపై తీసికోమని అమెరికా సూచించిందని అమెరికా ప్రతినిధి శ్రీ థార్నెస్ స్టెర్లి తెలిపారు.

అణ్వస్త్ర రవాణా వాహనాలను, విదేశీ స్థావరాలను రద్దుచేసే ప్రతిపాదన నిరాయుధీకరణ రెండవదశ క్రిందకు రావాలని బ్రెజిల్ ప్రతినిధి చేసిన సూచనను శ్రీ జోరిన్ తిరస్కరించారు

మాస్కోవద్ద రైళ్లదుర్ఘటన

7 గురి మరణం

మాస్కో, మే 10: మాస్కోకు పశ్చిమైశ్యదూరంలో ఒకప్యాసింజరు బండి ఒకగూడ్సుబండి గుద్దుకున్నందున సంభవించిన ప్రమాదంలో కనీసం 7 గురు మరణించి ఉంటారు. గాయపడినవారి సంఖ్య ఇంకా తేలలేదు.

లేఖలు

నిర్బంధ ప్రాథమిక విద్య

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ప్రాముఖ్యతను చూపి నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు పరచుకున్నందుకు అభినందించవలసినదే.

ప్రతిపాఠశాలలోను ముఖ్యముగా పేదవారి బిడ్డలకు మధ్యాహ్న భోజన వసతి కల్పించుటకు గట్టిప్రయత్నం చేయడం అవసరం. సమితులలో విద్యాశాఖాధికారులు, సాంఘిక సంక్షేమ శాఖాధికారులు గ్రామసీమలలో తిరిగి దండ్రుల సమావేశాలు జరిపి, వారి బిడ్డల విద్యాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యాన్ని కల్పించడానికి తగిన ప్రచారం చేయడానికి కృషి చేయవలెను.

(పలమనేరు) సి. వి. సిద్ధయ్యశాస్త్రి.

* * *

ఆలిండియా రేడియోలో తెలుగు కార్యక్రమాలు

ఆర్యా, ప్రవాసాంధ్రులమైన మాకు మాతృభాషమైన భారతిలోని మీ కారు తెలుగు భాషమీదకూడా బలమయిన అభిమానం వుంది. మాకు భారతి ప్రభుత్వం (కాంగ్రెస్ వాయకులు) చేసిన మేలు ఏమీ లేదనే అనాలి. ఒక్కటి మాత్రం మాకు గొప్ప సెన్సేషనుగా కనపడుతుంది. అదే 'ఆలిండియా రేడియోలో తెలుగు ప్రసారం.' ఇందులోనూ బర్మా ఆంధ్రులు, మలయా ఆంధ్రులు ఎంతో వేడుకున్నారు. కాని ఫలితం శూన్యం. పదవాలయిన జాతీయభాషలకు అవకాశం యివ్వనలసిన ఆలిండియా రేడియోలో "సేకభాషలందు తెలుగు లెస్స" అని మన్నన బడిసిన తెలుగు భాషకు సముచిత అవకాశం లేనందుకు ఎంతో విచారంగావుంది. అయితే సమాచార, రేడియో ప్రసారశాఖలమంత్రిగా నియమితులైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి తెలుగు భాషకు అవకాశం యిస్తారని సంబరపడిపోయాం. ఆయనగారి మౌనం మమల్ని నిరుత్సాహపరచిందనే చెప్పాలి. ఆలిండియా రేడియోలో తెలుగు కార్యక్రమాలు యిక్కడైనా వచ్చేట్లు చూడవలసిందని మీ ప్రాంతాధ్యక్షుల తరఫున మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను.

(రంగూన్) పొండ్రంకి సుబ్బయ్య.

* * *

విద్యాలయాల్లో సీట్లకొరత

ఆర్యా, కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైంది. విద్యాలయములలో తమ పిల్లలను చేర్పించుటకు తల్లిదండ్రులు పడుపాట్లు మిక్కుటముగా వున్నవి. ఒక ప్రక్కన ఎం.బి.బి.ఎస్. బి.యి మొదలగు చదువులకు సీట్లు దొరకుట దుర్లభంగా వుంటూ వచ్చింది. కాని ప్రస్తుతం ఫస్టుఫారం లోనే సీటుదొరకడం దుర్లభంగా వుంది. పిల్లలను చేర్పించుటకు ఏ స్కూలుకో వెళ్లినా సీటు లేదనో జవాబే వస్తోంది. ఇలావుంటే విద్యాభివృద్ధి ఏలాగౌతుంది? మా మాతృభూమి ప్రాథమిక విద్య, సెకండరీ విద్యయే అందుబాటులో లేకపోతే విద్యాభివృద్ధి ఏం సాధించినట్లు? ప్రభుత్వ పరిగణన పొందిన ఎలిమెంటరీ స్కూలులో చదవ తిరగతి వ్యాపయి అంక తిరగతి లేక భుషుఫారంలో చేరాలంటే మళ్లీ అదివ్యాక్షిపరీక్షకు కూర్చోవలయునట. అలాటప్పుడు ప్రభుత్వ పరిగణనపొందిన యీ ప్రాథమిక పాఠశాల సర్టిఫికేటుకు విలువేమిటో?

ఇంకా సీట్లు దొరకడం పరిస్థితి మిన్న తిరగతి ప్రవేశములకే గట్టిగా వుంటే అది లంచగొండితనమునకు దారి తీస్తుంది. ఇలాంటి పరిస్థితి విద్యార్థుల తల్లిదండ్రులపట్ల భారంగా వుంటుంది. కాబట్టి ప్రభుత్వం యీ సీట్లకొరత తొలగించి ఎల్లరకూ సెకండరీ విద్య అందుబాటులోయుండే ఏర్పాటు కల్పిస్తారని ఆశిస్తాం. లేనిచో విద్యాలయములలోకూడా అవినీతి ప్రవేశించగలదు.

కె. వసంత సుబ్బారావు
(గాంధీతత్వ ప్రచార కేంద్రం, విశాఖపట్నం)

* * *

జనగణన శాఖ మాజీ ఉద్యోగులు

ఆర్యా, మనదేశంలో 10 ఏండ్ల కొకసారి జనగణన జరుగుచున్నది. ఈ జనగణన శాఖను కేంద్ర ప్రభుత్వంలో హోం శాఖ నిర్వహిస్తున్నది. మా జిల్లాల కొక జనగణన కార్యాలయము నెలకొల్పినది. ఒక్కొక్క కార్యాలయానికి 300 మంది కార్యాలయములో పనిచేసినది. ఈ కార్యాలయాలలో పనిచేసిన సిబ్బందికి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉద్యోగులను నియమించడం లో ప్రాధాన్యత యిచ్చుట అత్యావశ్యకము. 1951 జనాభా లెక్కల సేకరణలో పనిచేసిన సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, కేంద్రము కూడా ఉద్యోగాలిచ్చినట్లు తెలిసినది. 1961 లో పనిచేసిన సిబ్బందికి యింతవరకు యిట్టి ప్రాధాన్యతి యిచ్చి వుండలేదు. గనుక 1961 జనాభా లెక్కల సేకరణలో పనిచేసిన సిబ్బందికి తీవ్రమైన త్వరలో కేంద్ర ప్రభుత్వపు ఉద్యోగములిచ్చి సహాయము చేస్తుందని ఆశిస్తున్నాను.

చేకూరాజు వెంకటేశ్వరరావు
(బల్లి శ్రీ...)

* * *

ఏలూరులో బస్సు ప్రయాణీకుల ఇబ్బందులు

ఆర్యా, ఏలూరులో బస్సు ప్రయాణీకులు తీవ్ర ప్రజలుగా వుంటున్నారు. బస్సులు దొరకక ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. బస్సులు చాలడంలేదు. కనుక బస్సు అదనంగా బస్సులను నడపాలని కోరుచున్నాము. మరియు బస్సు స్టాండు నిలుపడానికి నీడలేదు. ఎండలు తీవ్రంగా వున్నాయని పిల్లలు, పిల్లల తల్లులు వృద్ధులు బాధపడుతున్నారు. కనుక నీడ వేయించి వేయించాలని అధికారులకు మనవి చేస్తున్నాను.

అమరం వేంకట మహేశ్వరరావు
(విజయవాడ)

పాకిస్తాన్‌లో రాజకీయ పార్టీలపై ఆంక్ష కొనసాగింపు

ఆయూబ్‌చే ఆర్డినెన్సు జారీ: పార్లమెంటు చర్చించేదాకా అమల్లో ఉంటుందని వెల్లడి

రావల్పిండి మే 10: దేశంలో రాజకీయ ప్రాధాన్యతగల పత్రికలను నిషేధిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు ఆర్డినెన్సు జారీచేశారు. రాజకీయపక్షాల విషయమయి ప్రత్యేకంగా ఏర్పడిన కేమన్ అసెంబ్లీ పూర్తిగా చర్చించేదాకా ఈ ఆదేశం అమలులో వుంటుందని ఆర్డినెన్సులో తెలిపారు.

కేంద్రం ద్వారా కానవచ్చేదంగా చట్టపూర్వకంగా అనుమతి లభించే తప్ప రాజకీయశాఖల ప్రచారం చేయడానికి కొత్తగా పార్టీలు పదవడానికి కొంతమంది కలసి ఒక సంస్థగా ఏర్పడడానికి వీలులేదని ఆర్డినెన్సు స్పష్టం చేసింది.

ఒక వ్యక్తిగా లేని కొందరు వ్యక్తులతో కూడినసంస్థలు పెద్దయెత్తులలోగాని ఈ క్రింది పేర్లతో వ్యవహరించబడుదురు. "అవామిలీగ్, కమ్యూనిస్టుపార్టీ జమాత్ ఇస్లామిపార్టీ ముస్లిమ్‌లీగ్ నేషనల్ అవామిలీగ్ నేషనల్ అవామి పార్టీ నిజామి ఇస్లామిపార్టీ రిపబ్లికన్‌పార్టీ.

ఈ ఆర్డినెన్సు ఆదేశాలను భిన్నంగా నడుచుకున్నవారికి ఒక సంవత్సరం కఠినశిక్ష కాని, జరిమానా కాని లేదా రెండూ విధించబడతాయి. ఆర్డినెన్సును రాజకీయ సంస్థల (అక్రమ కార్యకలాపాల నిషేధం) ఆర్డినెన్సు అని పిలువబడుతుంది. రాజకీయ పక్షాలపై సైనికచట్టం విధించిన నిషేధం రద్దవుతుందని ఈ ఆర్డినెన్సులో తెలిపారు.

చైనాల

రాజ్యసభ పిత డా॥ రాధాకృష్ణన్

పార్టీలు సమావేశంలో ప్రధాని. ప్రతిపక్షనాయకుల ప్రస్తుతి

రాష్ట్రపతిగా దేశాన్ని గొప్పకుటుంబంగా తీర్చిదిద్దగలరని నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ, మే 11:

రాజ్యసభ అధ్యక్షపదవిని ఆఖరు రోజుగా నిర్వహిస్తున్న డా॥ రాధాకృష్ణన్‌ను ప్రధాని నెహ్రూ, రాజ్యసభలోని అన్నిపక్షాల నాయకులు నేడు ప్రశంసించారు. 'రాజ్యసభ పిత'గా డా॥ రాధాకృష్ణన్‌ను నెహ్రూ అభివర్ణించారు.

ఒక సన్నకుటుంబముగా రాజ్యసభను మార్చినప్పే, త్వరలో అత్యున్నతమైన రాష్ట్రపతి పదవి నలంకరించినప్పుడు దేశాన్నికూడా ఒక పెద్ద కుటుంబముగా డా॥ రాధాకృష్ణన్ తీర్చిదిద్దగలరనే విశ్వాసాన్ని ప్రధాని నెహ్రూ, రాజ్యసభ సభ్యులు వెల్లడించారు.

డా॥ రాధాకృష్ణన్ యీ సందర్భంగా మాట్లాడుతూ యిలా అన్నారు:

"నేను యీ దౌర్భాగ్యపదవిని విజయవంతంగా నిర్వహించానంటే, అది సభ్యుల సహృదయత, అభిమానాల వల్ల నే. జాతీయసుస్థిరతకు ప్రతిసభ్యుడూ కృషిచేయవలసివున్నది.

రెండు ఆగ్రరాజ్యాలు పునఃప్రారంభించిన అణ్వస్త్రపరీక్షలు మానవజాతి భవిష్యత్‌కే చాలా ప్రమాదకరంగా తయారైనవి. అణ్వస్త్రపరీక్షల పునఃప్రారంభం మహాఘోరము. ఈమహాఘోరం చేయడంలో పాల్గొనటము తుదకు సర్వనాశనమవడంతో అంతమవుతుంది. కనుక ప్రతినాదశలోవున్న మానసిక, నైతిక స్థాయి అభివృద్ధికి కృషిచేయాలని కోరుతున్నాను. ఈవిషయంలో కక్షిపంచనలేకుండా కృషిచేస్తాను.

రాజ్యసభ అధ్యక్షులు అవుతున్న డా॥జకీర్ హుసేన్ ప్రముఖవిద్యావేత్త, పరిపాలనానుభవజ్ఞుడు, వివేకి, గంభీరుడు, సహనశీలి. నాకు యిచ్చిన విధంగానే సభ నూతన సభాధ్యక్షులకు కూడా సహకారాన్నిస్తుందని ఆశిస్తున్నాను."

పిడోక్లులు చెలుతూ సభ్యులు ఉపన్యసించిన తరువాత డా॥ రాధాకృష్ణన్ అవసరతిరస్కారై సెలవు పుచ్చుకున్నారు.

రాజ్యసభ అధ్యక్షుపదవి నుండి డా॥ రాధాకృష్ణన్ విరమిస్తున్నందునకు ఒకవైపు కొంచెము విచారకరంగాను, మరోవైపు సంతోషంగానూ వున్నదని ప్రధాని నెహ్రూ అన్నారు.

డా॥ రాధాకృష్ణన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ యిలా చెప్పారు:

"మీ అధ్యక్షతన రాజ్యసభ సమావేశమయ్యే గౌరవాని కిది మాకు ఆఖరు రోజు. ఇకనుంచి, మీరు యీ సంస్థకంటే కూడా ముఖ్యమైన సంస్థకు, అనగా దేశానికి మీరు అధ్యక్షులు కనిపిస్తారు. అధ్యక్షులుగా ఒక పెద్దకుటుంబములాగా మార్చిన యీ సభనుండి మీరు దూరమవుతున్నందుకు మాకు కొంచెము విచారకరంగా వుంది. మరోవైపు, మీరు దేశంలో అత్యున్నత పదవికి వెళుతున్నారని సంతోషంగానూ వుంది. ఆ ఉన్నతపదవి నలంకరించి తాము దేశాన్నికూడా ఒక పెద్దకుటుంబముగా మార్చేందుకు, అనగా దేశసమైక్యతను సాధించేందుకు కృషిచేస్తారని మా దృఢవిశ్వాసము.

గత 10 ఏండ్లుగా మీరే తీర్చిదిద్దిన ఈసభను మీరు వదలి పోతున్నందుకు కొంచెము విచారకరంగాను దేశాన్నే తీర్చి దిద్దగల అవకాశాన్ని పొందబోతున్నందుకు సంతోషంగాను వుంది. పరస్పర విరుద్ధములైన యీ విచారసంతోషాలమధ్య ఏమి చెప్పవలెనో తోచడములేదు."

కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్ గుప్త, పి. ఎస్. పి. నాయకుడు శ్రీ గంగాశరణ్ సిన్హా, స్వతంత్ర పక్షనాయకుడు శ్రీ దహ్యాభాయ్ పటేల్ జనసంఘ నాయకుడు శ్రీ వాజ్‌పేయీ శ్రీ ఎ. డి. మణి (స్వ) రాజకుమారి అమృత కౌర్, శ్రీమతి గీతాపరమానందగార్లు డా॥ రాధాకృష్ణన్ వ్యక్తిత్వమును గూర్చి ఉపన్యసించారు.

పాకిస్తాన్-చైనా సరిహద్దు ఒప్పందం

అమెరికా వ్యాఖ్యపై పాక్ ప్రతినిధి కినుక

రావల్పిండి, మే 10: సరిహద్దులను నిర్ణయించుకోడానికి పాకిస్తాన్-చైనా కుదుర్చుకున్న ఒప్పందంపై అమెరికన్ అధికారులు చేసినవ్యాఖ్యను పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల కార్యదర్శి అమెరికన్ విదేశాంగశాఖలో దీనవన్నాయి ఉద్యోగులు చాలా తొందరపడి నిర్ణయాలకు వస్తారని చెప్పారు.

"ఇటువంటి వ్యాఖ్యలవల్ల మా ప్రజాభిప్రాయ పేదీ కలుగదు. భారతదేశంపై పన్నిడి తేవడానికి కమ్యూనిస్టు చైనాతో మేము చేతులు కలపడం అమెరికాను కలవరపరచని వుంటుంది." అన్నారు ఆ కార్యదర్శి.



గుల్హాతీ నివేదిక అందిన తర్వాత అంతర్రాష్ట్ర సమావేశం ఏర్పాటు

ఈలోగా సాధ్యంకానిది కేంద్రమంత్రి జవాబు

జులైలో నివేదిక అందే సూచన: తగాదాలో మద్రాసు భాగస్వామిగా కేంద్రం గుర్తించడంలేదని వెల్లడి

న్యూఢిల్లీ, మే 11:

కృష్ణా, గోదావరి నదీజలాల వినియోగముగురించి గుల్హాతీ సంఘంవారి నివేదిక అంది, పరిశీలన ముగిసినతరువాత ఈ వివాదానికి సంబంధించిన రాష్ట్రాల సమావేశమును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేయదలచింది.

శ్రీ వి. సి. శుక్లా ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఇరిగేషన్ విద్యుత్ శాఖ కేంద్రసహాయమంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ నేడు లోక్‌సభలో ఈ సంగతి వెల్లడించారు.

ఈ తగాదా పరిష్కారము యేనిమిత్తము కేంద్రము వివిధరాష్ట్రాల ప్రతినిధుల సమావేశము ఏర్పాటు చేయాలని సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లు ఆయన చెప్పారు.

గుల్హాతీసంఘం నివేదిక రాకముందు అంతరాష్ట్ర మహాసభ జరుగదని అనుబంధప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ అలగేశన్ తెలియజేశారు. అంతరాష్ట్ర సమావేశానంతరమే ఈ కమిషన్ ఏర్పాటు జరిగిందని అన్నారు.

జులై ఆఖరుకు కమిషన్ నివేదిక సమర్పించగలదని తెలుస్తున్నది.

ఈ తగాదాను పరిష్కరించకుండా కొనసాగనివ్వడానికి కారణమేమని శ్రీ హెచ్. వి. కామత్ అడిగారు.

ఇది వివిధరాష్ట్రాలకు సంబంధించిన సమస్య అయినందున జాగ్రత్తగా వ్యవహరించవలసి రావడమే కారణమని శ్రీ అలగేశన్ అన్నారు.

మద్రాస్, ఆంధ్ర విడిపోయిన తరువాత ఈ వివాదములో మద్రాసు భాగస్వామి ఎల్లా అవుతుందని ఒక సభ్యుడు అడుగగా "అల్లా అని కేంద్రము భావించటములేదు. మద్రాస్ ప్రభుత్వము గుల్హాతీసంఘానికి కొన్ని విషయాలను విన్నవించుకున్నది" అని సహాయ మంత్రి చెప్పారు.

భాషలపుత్పత్తి శాస్త్రంలో డిగ్రీ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏర్పాటు

హైదరాబాద్, మే 10: ఈ విద్యాసంవత్సరంనుండి భాషల పుత్పత్తి శాస్త్రములో యం. ఎ. డిగ్రీ ఏర్పాటు చేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం సంకల్పించింది.

రష్యన్ డిప్లమా తిరగతులలో చేరే వారికి సోవియట్ ప్రభుత్వము పంపిన ఇద్దరు రష్యన్ అధ్యాపకులవద్ద అధ్యయనము చేసే అవకాశము లభిస్తుంది.

ఇర్నులీజంలో డిప్లమా తిరగతిని డిగ్రీ తిరగతిగా మార్చాలని నిశ్చయించి ప్రస్తుతానికి అనుమతిని తీర్చిదిద్దారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, మే 11: క్రైం బ్రాంచి పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. కె. మునిస్వామి సెంట్రల్ ఇంటలిజెన్స్ బ్యూరోకు బదిలీ అయిన శ్రీ బి. వి. రాజేశ్వరనుండి లాఅండ్ ఆర్డర్ అదనపుబాధ్యత తీసుకున్నారు.

శ్రీ టి. వి. రాజేశ్వర్ నిన్న మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

పాకిస్తాన్‌లో నాగాల ప్రవాస ప్రభుత్వం ఏర్పడక పోవచ్చు

నెహ్రూనమ్మికః మరికొంతమంది పాకిస్తాన్‌కు వెళ్ళుతున్నట్లు తెలియదని ప్రధాని జవాబు

న్యూఢిల్లీ, మే 11:

తూర్పు పాకిస్తాన్‌కు తప్పించుకొనిపోయిన నాగవిద్రోహులచే ప్రవాస ప్రభుత్వము ఏర్పాటుచేయకపోవచ్చని నేడు లోక్‌సభలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ చెప్పారు.

"ఫిజీ భారతదేశములో ప్రవేశిస్తే అరెస్టు చేస్తాం. ప్రభుత్వానికి అందిన సమాచారాన్ని బట్టి నిన్నటి వరకు ఫిజీ జెనీవాలో వున్నారు" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఫిజీ పాకిస్తాన్ చేరినట్లు, నాగవిద్రోహుల ముఠా ఇంకొకటి తూర్పు పాకిస్తాన్‌కు దాటినట్లు పత్రికావార్తలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకొనివస్తూ శ్రీ కిషన్‌చంద్ర సేఠ్ పంపిన నోటీసుపై శ్రీ నెహ్రూపై విషయాలను వెల్లడించారు.

ఫిజీ గురించి నిర్దిష్టమైన సమాచారము ఇవ్వటము కష్టమని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే ప్రభుత్వానికి అందిన సమాచారములబట్టి ఫిజీ మే 9 వ తేదీన అంతర్జాతీయ రెడ్‌క్రాస్, అంతర్జాతీయ న్యాయవాదులసంఘపు వారు కలుసుకునేందుకు జెనీవాకు బయలుదేరినట్లు తెలుస్తున్నది. అనుకున్న చోటికు బయలుదేరక పోయినప్పటికీ ఫిజీ మే 9 వ తేదీ సాయంత్రము నకు జెనీవా చేరాడని ప్రధానమంత్రి చెప్పారు. "ఫిజీ ఇంకా జెనీవాలోనే వున్నాడు. నిన్నటివరకు అక్కడే వున్నాడు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

నాగవిద్రోహులు మరికొందరు తూర్పు పాకిస్తాన్ చేరిన విషయంలో తమవద్ద ఖచ్చితమైన సమాచారములేదని ఆయన అన్నారు.

"తూర్పు పాకిస్తాన్‌లో నాగవిద్రోహులచే ప్రవాస ప్రభుత్వంలాంటిది ఏర్పాటు చేయబడకపోవచ్చనీ, నాగాల వునికివల్ల పాకిస్తాన్ ప్రభుత్వానికి ఎంత ఇరకాటముగా వున్నదో పాకిస్తాన్ పత్రికలో ఒక వ్యాసము వుందని" శ్రీ నెహ్రూ చెప్పారు.

నాగాలను భారతదేశానికి పంపివేయాలని సూచించబడిందనీ అందువలన ఎక్కువమంది ఆ దేశానికి వెళ్లే అవకాశము వుండదని అనుకుంటున్నామని ప్రధానమంత్రి చెప్పారు.

శ్రీ హంబారువా ప్రశ్నకు సమాధానమిస్తూ నాగాప్రదేశ్ పరిపాలనా సంఘం ప్రధాన ఎగ్జిక్యూటివు ఇంజనీరుకు నాగవిద్రోహులను క్షమించగోరుతూ ఫిజీలో లేఖ వ్రాసిన విషయమై తమకేమీ తెలియదని శ్రీ నెహ్రూ చెప్పారు.

చిన్న పరిశ్రమలకు విద్యుత్ కోత

వర్తించకుండా చేయడానికి ప్రభుత్వ షరతు

హైదరాబాదు, మే 11: ప్రాంతీయ సింగ్ పరిశ్రమలు మినహా మిగతా కుటీర పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరాలో కోత వుండదని రాష్ట్రప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించింది. అయితే ఈ పరిశ్రమలు సాయంత్రము 6 గంటలనుంచి రాత్రి 10 గంటలవరకు మాత్రమే పని చేయాలనే షరతు మీద ఈ కోత వర్తించకుండా చేస్తారని ప్రకటనలో వివరించారు.

పై షరతును ఒప్పుకొని నడుచుకోదలచిన పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమల వివరాలను, రిజిస్ట్రేషను నెంబరును, సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటలవరకు విద్యుచ్ఛక్తిని వినియోగించుకుంటామని తెలియజేస్తూ జాయింటు డైరక్టర్ (పటేరపరిశ్రమలు) వాణిజ్యపరిశ్రమల కార్యాలయం హైదరాబాదుకు పంపాలి.

4 సార్లు మరణించి బతికిన వ్యక్తి

లివర్‌పూల్, ఇంగ్లండ్, మే 10: ఈ విశ్వ వయస్కుల శ్రీ రాయ్ నూకీ వాలుగుసార్లు మరణించి బతికాడు. అతడు ఇటీవల లంకషైర్ నగర వైద్యశాలనుండి విడుదలై స్వస్థలానికి వెళ్లాడు.

10 టన్నుల బరువుగల లారీ చక్రాలక్రింద అయన పడిపోయారు. ఎముకలు విరగటం, నరాలు తెగిపోవటం, వూపిరితిత్తికి రంధ్రం పడటం మొదలైన పెక్కు గాయాలు తగలడంతో వారికి ఆస్పత్రిలో శస్త్రచికిత్స జరుపబడింది. ఆధునిక పద్ధతులు, పరికరాల సహకారంతో గించి వైద్యబృందం వారిని బతికించటానికి విశేషంగా శ్రమపడింది.

శ్రీ మాలే ఆపరేషన్ బల్లపై వాలుగుసార్లు మరణించాడు: 4 సార్లూ గుండెను తిరిగి కొట్టుకునేలా చేశారు.

ఆరు నెలలు పెనుగులాడినవారు పునరారోగ్యవంతులయ్యారు. తిమ కిప్పుడెంతో కులాసాగా వున్నదని వారన్నారు.

రాజధానిలో చౌక అంగళ్ల మూసివేత

గిరాకిలేని కారణం

హైదరాబాదు, మే 11: జంటనగరాల్లో మునిసిపలు కార్పొరేషను నడుపుతున్న చౌకధర ధాన్యము అంగళ్ళను త్వరలోనే మూసివేయనున్నారు.

ఈ దుకాణాలవలన కార్పొరేషన్‌కు బాగా నష్టము వస్తోందని ఇబ్బంది లేకుండా బజారులో సరుకులు లభ్యమౌతున్నందున ఈ దుకాణాల అవసరం తీరిపోయిందని కార్పొరేషన్ సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

శ్రీశైలంలో యాత్రికుని మృతి

శ్రీశైలం, మే 11: శ్రీశైల దేవస్థాన నిర్వహణోద్యోగి యిలా వ్రాస్తున్నారు: "సుమారు 62 ఏండ్ల వయస్సుగల వ్యక్తి, ఈనెల 6వ తేదీన శ్రీశైలంలో దేవస్థాన సమీపమున పరమపదించారు. ఆయనవెంట ఎవరూలేరు. ఆయన దగ్గరున్న నూలు సంచిలో కర్నూలు ఆస్పత్రి వారిచ్చిన చీటీమీద తిమ్మారెడ్డి అనే పేరున్నది."

ఎగుమతుల విస్తరణకు వ్యాపార సలహా మండలి

15 మందితో ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం: పార్లమెంటులో మంత్రి శ్రీ షా వెల్లడి

న్యూఢిల్లీ, మే 11:

వ్యాపారవిస్తరణ, ఎగుమతుల విస్తరణలపై సలహాలు నివ్వటానికి అధికారులు, అనధికారులతో ఒక వ్యాపార సంఘాన్ని ఏర్పాటుచేయటానికి భారతప్రభుత్వం నిర్ణయించుకున్నదని నేడు పార్లమెంటులో అంతర్జాతీయ వ్యాపారశాఖ మంత్రి శ్రీ మనూభాయ్‌షా ప్రకటించారు.

ప్రభుత్వ నిర్ణయాలను జల్లడిచేసే నివేదికను వారు రెండు సభలకు సమర్పించారు.

ఈ సంఘంలో 15 నుంది సభ్యులుంటారు. సంఘం న్యూఢిల్లీలో జూన్ 4న తొలిసారి సమావేశమవుతుంది. సంఘానికి శ్రీ షా అధ్యక్షులు, ఆ శాఖలోని ప్రత్యేక కార్యదర్శి వుపాధ్యక్షులు.

ఈ సంఘం కాలపరిమితి 2 ఏళ్ళు. సంఘం నెలకొకసారి సమావేశమై వాణిజ్య, వ్యాపార రంగాలలోని వివిధ అంశాలను సమీక్షించి ప్రభుత్వానికి వృద్ధి పెరుగుదల, అంతర్జాతీయ వ్యాపారం, ఎగుమతుల విషయంలో సలహాలిస్తుంది. దిగుమతుల పరిశీలన సక్రమమైన దిగుమతి- ఎగుమతి సంబంధాల ఏర్పాటుకుకూడా సంఘం సూచనలిస్తుంది.

సంఘం ఎగుమతి పదుపాయాలు సరసధరల ఏర్పాటువంటి సమర్థవంతమైన వ్యాపార పద్ధతుల విస్తరణ పట్లకూడా దృష్టి వుంచుతుందని ఆశిస్తున్నారు. ముఖ్యమైన ఎగుమతిసరకుల విషయంలో జరిగే వ్యాపారాభివృద్ధి సమస్యనుకూడా సంఘం పరిశీలిస్తుంది.

బదరీనాథ్ రోడ్డు ఏడాదిలోగా బాగు

లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 4: యాత్రికుల భద్రతకుగాను బదరీనాథ్‌కు వెళ్లే మార్గాన్ని ఏడాదిలోగా బాగు చేయటానికి ప్రభుత్వం ఆశిస్తున్నదని నేడు లోక్‌సభలో కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి, శ్రీ కె. రఘురామయ్య వెల్లడించారు.

ఈ రోడ్డు సరియైనస్థితిలో లేనందున ఈ ఏడాది బదరీనాథ్‌ను సందర్శించవలదని యు. పి. ప్రభుత్వం యాత్రికులను కోరినసంగతి ప్రభుత్వానికి తెలుసునని వారొక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గోవాలో బాంబు పేలిన పదంతం

న్యూఢిల్లీ, మే 11: నిన్న గోవాలో పురపాలకసంఘ కార్యాలయ భవనంలో బాంబు పేలిన పుదంతంపై టెలిఫోను ద్వారా మరికొంత సమాచారాన్ని రాబట్టటానికి ప్రభుత్వం ప్రయత్నించిందికాని ఫలించలేదని నేడు లోక్‌సభలో ప్రధాని శ్రీ నెహ్రూ వెల్లడిచేశారు.

ఈ అంశాన్ని శ్రీ బిషన్ చందర్ సేఠ్ ప్రభుత్వదృష్టికితేగా ప్రధాని సైదిధంగా జవాబిచ్చారు.

ఇదివరలో గోవావిముక్తి సంరంభ సమావేశంలో కూడా ఇట్టి ప్రయత్నం జరిగినట్టు వార్త వచ్చిందని శ్రీ నాథ్ పాయ్ (పి. ఎస్. పి) అన్నారు. గోవా విముక్తి పట్ల సంతోషంగాలేని పోర్చుగీసువారి ఆజేశంతో గోవాలో ఏదైనా ఒక జట్టు పనిచేస్తున్నదేమో ప్రభుత్వం ఆరా తియ్యాలని వారు కోరారు.

అటువంటి జట్టు వున్నదో, లేదో తాము చెప్పలేమని ప్రధాని సమాధానమిచ్చారు. ఒకరు ఆ బాంబును విసరటం కాని ఆచట వుంచటంకాని జరిగిందని అతనిని అరెస్టు చేయకపోతే మళ్ళా అతడు ఆ పనికి పూనుకోవచ్చునని ప్రధాని అన్నారు.

భారత నేపాల్ సరిహద్దు పరిస్థితి

లక్నో, మే 10: భారత నేపాల్ సరిహద్దు ప్రాంతాలలో పరిణామాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదనీ, ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తున్నదనీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా నేడు వెల్లడించారు.

ఇరియన్ సమస్య:

ఏ అవాంతరానికైనా ఇండోనీషియా సన్నాహం

రష్యానుంచి సమృద్ధిగా ఆయుధాలు రాగలవని విదేశాంగమంత్రి సుబాంద్రియో ప్రకటన

జకార్తా, మే 11:

పశ్చిమ ఇరియన్ విమోచనం సందర్భంలో ఎటువంటి అవాంతరం వచ్చినా ఎదుర్కొనేందుకు కావలసిన ఆయుధాలన్నీ కొన్నివారాలలోనే అందగలవని ఆశిస్తున్నట్లు ఇండోనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబంద్రియో అన్నారు.

శ్రీ సుబంద్రియో మాస్కోనుంచి రాత్రే ఇక్కడికితిరిగివచ్చారు. అక్కడ ఆయన ఆయుధాలకోసం రష్యాకు చేరం ఇచ్చినసంగతి తెలిసిందే. ఇండోనీషియా రష్యానుంచి ఆయుధాల కొనుగోలుకు ఏర్పాటు చేసుకొనటం గత 18 మాసాలలో ఇది మూడవసారి.

ఏరకం ఆయుధాలు కొంటున్నదీ చెప్పేందుకు శ్రీ సుబంద్రియో నిరాకరించారు. స్వయం చోదితాస్త్రాలుకూడా వున్నాయా అన్నదానికికూడా ఆయన జవాబు చెప్పలేదు. తాము వెళ్లిన కార్యం తృప్తిగా నెరవేరిందనీ, చాలా మాసాలుగా వస్తున్నట్లే ఇక మీదట కూడా రష్యానుంచి ఆయుధాలు వస్తూ వుంటవనీమాత్రం ఆయన చెప్పారు.





మధ్యప్రదేశ్ మంత్రివర్గం

భోపాల్, మే 10: [illegible] 26 న లేదీన మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశ మయ్యేలోగా యీ మంత్రివర్గాన్ని మరికొంతమేర విస్తృతం చేయదల్చు కున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ భగవంతరావు మండ్లాయ్ చెప్పారు. ఒక పత్రికా ప్రతి నిధి వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పైవిషయం తెలియజేశారు.

భాగవత ప్రామాణిక గ్రంథ ప్రచురణకు సంకల్పం

శ్రీ రాయప్రోలు సుబ్బారావు అధ్యక్షతన సంఘం: వచ్చే ఏడాది మరికొన్ని గ్రంథాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 10: పోతన రచించిన 'మహాభాగవత' ప్రామాణిక గ్రంథాన్ని ప్రచురించాలని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీవారు సంకల్పించారు.

ఈ విషయాన్ని తెలియజేస్తూ అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ఇందుకొరకు ప్రఖ్యాత పండితులతో ఒక సంఘాన్ని నియమించామని అన్నారు. ఈ సంఘంలో ఈ క్రిందివారు వున్నారు: ఆచార్య రాయప్రోలు సుబ్బారావు (అధ్యక్షులు) డా॥ బి. రామరాజు, డా॥ దివాకర్ల వెంకటావధాని (సభ్యులు).

ఈ సంఘంవారు గత పాలకులందల ఏండ్ల నుంచి లభ్యమైన మహాభాగవత వ్రాతప్రతులను పరిశోధించి ప్రామాణిక గ్రంథాన్ని సమకూర్చుతారు. వీరు పరిశోధించే ప్రతులలో అనేకం తాళపత్ర గ్రంథాలుకూడా వున్నాయి.

వర్తమాన సందర్భంలో అకాడమీవారు కొన్ని ముఖ్యమైన ఇతర గ్రంథాలనుకూడా వెలువరించుతారు. అందులో ప్రధానమయినవి 'దాక్షిణాత్య భాషల చరిత్ర' ఈ గ్రంథములో మరాఠీ, తమిళం, కన్నడం, మళయాళ భాషల చరిత్ర పొందుపరుస్తారు. వచ్చేఏడాది తిరిగి భాషల చరిత్ర ముఖ్యంగా ఒరియా, బెంగాలి, గుజరాతీ, అస్సామీస్ భాషలను గురించిన సమగ్ర గ్రంథం అకాడమీ తరఫున వెలువరించాలని సంకల్పించినట్లు శ్రీ రామానుజరావు వెల్లడించారు.

అధ్యక్షతనభావిలో అకాడమీ ఇంకా క్రింది గ్రంథాలనుకూడా ప్రచురిస్తోంది: 'వ్యవసాయ వృత్తి కోశము' సంపాదకులు: డా॥ బి. హెచ్. కృష్ణమూర్తి, 'ఎన్నిచోడని పదప్రయోగ కోశము'-సంపాదకులు డా. దివాకర్ల వెంకటావధాని, "ఉర్దూ ఖనలపదకోశము" సంపాదకులు శ్రీ పి. సత్యనారాయణరాజు, "క్రియాపదకోశము" సంపాదకులు శ్రీ విశ్వనాథసత్యనారాయణ, "ఆంధ్రప్రదేశ చారిత్రిక భూగోళము" సంపాదకులు శ్రీ కుందూరి ఈశ్వరదత్తు.

కేంద్రప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలమంత్రిత్వ అధ్వర్యాన అమలు పరుపబడే పథకంక్రింద మూడు ముఖ్యమయిన గ్రంథాల ప్రచురణకు అకాడమీ పూనుకునే అవకాశం వున్నదని శ్రీ రామానుజరావు అన్నారు. ఆమూడు గ్రంథాలు ఇవి: ప్రామాణిక వ్యాకరణము, లోయర్ సెకండరీ విద్యార్థులకు వినియోగించే "పదకోశం", ఉన్నతి పాఠశాలల విద్యార్థులకు ఒక "ప్రామాణిక పదకోశం".

పరిపాలనా సంస్కరణలు

క్రమక్రమంగా జరుగుతాయని ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 10: పరిపాలనా సంస్కరణలు క్రమక్రమంగా తీసుకరావడానికి ప్రయత్నించాలని తొందరపడినందువల్ల అంతా యథాస్థితికివచ్చి ఆ తిరుగాటి తొచ్చుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ సూచించారు.

వారవారం జరిగే పత్రికావిలేఖరుల సమావేశంలో పరిపాలనా సంస్కరణల సంఘంచేసిన సిఫారసులను గురించి, రెవిన్యూబోర్డు రద్దుగురించి వేసిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

రెవెన్యూబోర్డు విషయమయి ఇంతవరకు ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేదని పదిపదిహేనేళ్లుగా ఈ సమస్య సమస్యగానే వుండిపోయిందని, బోర్డును రద్దుచేయాలని మనం భావిస్తున్న సమయంలో, అదిలేనిచోట్ల వాటిని నెలకొల్పడం జరుగుతోందని, కావున పరిపాలనలో సంస్కరణలు క్రమక్రమంగా జరగాలేకాని, తొందరపడి లాభంలేదని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

అమ్మన్నరాజా

న్యూఢిల్లీ, మే 9: హైదరాబాదు-విజయవాడ ఆకాశవాణి కేంద్రాల సంయుక్త కార్యక్రమ సలహాసమితి సభ్యురాలిగా కొండేపూడి శ్రీమతి పి. అమ్మన్నరాజా ఎం. పి., హైదరాబాదు, నియమింపబడ్డారు.

భట్టాచార్య కేసులో ప్రభుత్వ ప్రమేయం మంచిదికాదు

విడుదలయ్యే అవకాశాలేమైనా ఉంటే భగ్నంకావచ్చునని ప్రధానమంత్రి జవాబు

న్యూఢిల్లీ, మే 10: పాకిస్తాన్ సైనిక వ్యాయస్థానంచే దోషిగా నిర్ణయింపబడిన కర్నల్ భట్టాచార్య కేసులో భారత ప్రభుత్వమే నేరుగా వ్యవహరిస్తే, కర్నల్ భట్టాచార్యను విడుదల చేసే అవకాశాలు భంగమవచ్చునని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

కర్నల్ భట్టాచార్య చట్ట సంబంధమైన కారణాలపై గాక, యితర కారణాలపై పాకిస్తాన్ ప్రత్యేక మిలిటరీ ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకున్నాడు. ఇంతవరకు భారత ప్రభుత్వం పలువిధాల కర్నల్ భట్టాచార్యకు సహాయం చేసింది. అని ప్రధాని చెప్పారు. కర్నల్ భట్టాచార్య అప్పీలు విషయంలో భారతప్రభుత్వం ఏమిచేయగలదో తెలియడంలేదు. అని కూడా శ్రీ నెహ్రూ శ్రీమతి రేణూ చక్రవర్తికి సమాధానంగా చెప్పారు.

గూఢచారిగా వ్యవహరించాడనే ఆరోపణనుండి కర్నల్ భట్టాచార్య విముక్తుడైనందువ, గత డిశంబర్ లో న్యాయశాఖ మంత్రి హోమీ యిచ్చిన ప్రకారం 'ఉన్నతస్థాయిలో' కర్నల్ భట్టాచార్య కేసువిషయంలో ప్రభుత్వము ఏమి చర్య తీసుకుంటున్నదని శ్రీమతి రేణుచక్రవర్తి అడిగారు.

అంతకు ముందు డా॥ ఎల్. ఎం. సింఘ్వీ ప్రశ్నకు సమాధానమిస్తూ, పాకిస్తాన్‌లో దాదాపు 100 మంది విచారణ ఖైదీలు [illegible] విడుదల అయి [illegible] వున్నారని, వీరిపై విచారణలు చేయబడివున్నవని శ్రీమతి లక్ష్మీమేనన్ చెప్పారు.

వారి క్షేమాలకు సంబంధించిన సహాయమేమైనా [illegible] అని అడుగగా పాకిస్తాన్ ప్రభుత్వము అరెస్టుచేసిన భారతీయులకు సంబంధించిన ఏ సూచనలూ తెలియజేయలేదని, దోషిగా నిర్ణయింపబడి శిక్ష విధించబడిన తీరువారే వారి సమాచారము తెలుస్తూ వచ్చిందని, అందువల్ల మూలాలుగా ప్రభుత్వం యిచ్చే సహాయానికికూడా వీలులేక పోయినదని శ్రీమతి లక్ష్మీ మీనన్ చెప్పారు.

భారత భూభాగంనుండి అపహరింపబడిన భారతీయులలో కొందరిని విడిపించారా? అని శ్రీ హేమాబారువా అడుగగా 'విమోచన మే' లేదు అని శ్రీమతి మీనన్ అన్నారు. భారతీయుల అపహరణ సందర్భాలు ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు ఆ కేసులకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు పాకిస్తాన్‌తో భారత హైకమిషనర్ ద్వారా 'భారతీయుల అపహరణ' కేసులనిమయమై చర్యతీసుకున్నవి.

3 వ విజయవంతమైన వారం

నేడే చూడండి!

ముత్రాసు క్రౌన్‌లో

అన్నపూర్ణా వారి.....

ఇద్దరు మిత్రులు

రచనతో D.మధుసూదనరావు ☆ దర్శకుడు A.సుబ్బారావు

విజయప్రభ రిలీజ్



ఈ ఏటినుంచీ కాకినాడలో కొత్తగా స్త్రీలకళాశాలఏర్పాటు

అన్నవరం దేవస్థానంవారి వితరణ: 8 ఏళ్లపాటు ఏటా 25 వేలు మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9: అన్నవరం శ్రీ అనంతలక్ష్మి అమ్మవారి పేరిట కాకినాడలో ఒకస్త్రీలకళాశాలను స్థాపించడానికి అన్నవరం దేవస్థానంవారు నిర్ణయించుకున్నారు.

నిన్న యీ విషయమై ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, దేవాదాయశాఖ కమిషనరు శ్రీ పెద్దిలక్ష్మయ్య దేవస్థానం ధర్మకర్త శ్రీ గోపాలరావు, రూర్బల్ గోదావరిజిల్లా శాసనసభ్యులు కొందరు యిక్కడ గ్రీన్‌లాండ్సులో సమావేశమై ద్రవ్యం యేర్పాటుగురించి చర్చించారు. ఈ కళాశాల యీ యేడు నుంచి ప్రారంభం కాగలదని తెలుస్తోంది. ఏడాదికి 25 వేల చొప్పున 8 సంవత్సరాలపాటు అన్నవరం దేవస్థానంవారు దీనికి యిస్తారు మొదట ఒకలక్షరూపాయలు యిస్తారని తెలుస్తోంది.

పిడుగుపడి ఒకరిమృతి: ఇద్దరి మూర్ఛ

గుడివాడ సమీపంలో

గుడివాడ, మే 10: గుడివాడ పురపాలక సంఘం పరిధిలోని ముందపాడుదగ్గర నేటి సాయంత్రం పిడుగుపడి కొలుసు లక్ష్మయ్య (55) అనే ఆయన మరణించారు. ఆయన వెంట వున్న మరో యిద్దరు స్పృహతప్పి పడిపోయారు. పిల్లిముగ్గురు జారుమళ్ల దగ్గర వుండగా యీ గుర్తుటన సంభవించినది. లక్ష్మయ్యరోజ్ముక్కమిలిపోయినది. (స్వ. వి.)

ప్రముఖ పురుషులు తెల్లవారగానే ఇరాస్‌మిక్ వాడనారంభింతురు

ఖ్యాతి కందగోరే పురుషుడు ఎన్నికానిది ఇరాస్‌మిక్, వారి వైఖరియే విదర్శనం!

క్షౌరమునకు ... ఇరాస్‌మిక్ క్షౌరపొరవలపీతు దక్కని క్షౌరమున నవకూర్చును! త్వరితంగా, మన్నగా, మెరుంగా. మీ తలోరాలకు తగ్గట్టైన ఇరాస్‌మిక్ కోకోనట్ హెయిర్ ఆయిల్ తలోరాలకు పొగమగా వుంచును. తెల్లవారగానే ఇరాస్‌మిక్ వాడండి ...పొగమగా వుండుటకు అది నవం విధ్యపైన విధం.

మీరు దేనిని ఎన్నుకున్నా ఇరాస్‌మిక్‌నే వాడండి

ఇరాస్‌మిక్

పురుషులకు సాంపునింపును

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌చేత భారతదేశంలో తయారు చేయబడినది

Esso

జీవితమునకు హాయిని కలిగించే వస్తువులు

మనము ఎస్సో-పరిశోధనద్వారా పెట్రోలియంనుండి తయారైన ఎన్నో వస్తువులను వాడతామనే విషయము, మనలో చాల మందికి తెలియక పోవచ్చును. ఉదాహరణకు, మీ నిత్య ఉపయోగములోనున్న చాల ప్లాస్టిక్ సరకులు పెట్రోలియంనుండి తయారుచేయబడ్డాయి. దాదాపు అన్నిపనులకు, మామూలు రబ్బరుకంటె మేలైన సింథెటిక్ రబ్బరైన బ్యుటిల్ రబ్బరుకూడ పెట్రోలియంనుండి చేయబడుతోంది. పెయింటులు మరియు వార్నిషుల తయారులో వాడబడే సాల్వెంట్స్ మరియు అడిటివ్స్ పెట్రోలియం తయారులే. ఇంతేకాక, పెట్రోలియంనుండి జీవితమునకు హాయిని కలిగించే లెక్కలేనన్ని యితర వస్తువులు చేయబడతాయి.

ఎస్సో-పరిశోధన పెట్రోలియంతో అద్భుతాలను చేస్తోంది!

ఎస్సో స్టాండర్డ్ ఈస్టర్న్, ఇన్‌కార్పొరేటెడ్ (నరిమితమైన బాధ్యతతో యు. యస్. ఎ. లో స్థాపింపబడినది)

Printed and Published for Nageswara Rao Estates (Private)Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad 5703.